గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 216, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శనివారం - 14 - సెప్టెంబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని సుప్రీంకోర్టు చెప్పింది...
## సీఎంగా కొనసాగే హక్కు లేదు

- షరతులతో కూడిన బెయిల్ రావడం విశేషం కాదన్న వీరేంద్ర సచ్‌దేవ్
- లాలూ ప్రసాద్, మధుకోడా వంటి సీఎంల జాబితాలో చేరిపోయారని వ్యాఖ్య
- సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదని మరో నేత గౌరవ్ భాటియా ప్రశ్న


2

## వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

- ద్రవ్యోల్బణం తగ్గుతుండంతో వడ్డీ రేట్లు తగ్గిస్తుందనే అంచనాలు
- వడ్డీ రేట్ల తగ్గింపుపై తాము తొందరపడటం లేదన్న శక్తికాంతదాస్
- ఇతర కేంద్ర బ్యాంకులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచన


2

## కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో కీలక పరిణామం

- నిందితుడు సంజయ్ రాయ్‌పై నార్కో అనాలిసిస్ టెస్ట్ నిర్వహణకు నిరాకరించిన కోర్టు
- సీబీఐ విజ్ఞప్తిని తిరస్కరించిన సీల్దా కోర్టు
- పాలిగ్రాఫ్ టెస్టులో నిందితుడు చెప్పిన విషయాలను క్రాస్ చెక్ చేయాలని భావిస్తున్న దర్యాప్తు సంస్థ


2


## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులను సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్


2లో

- ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు
- కేదార్ నాథ్ యాత్రకు వెళ్లి చిక్కుకున్న దాదాపు 20 మంది ఏపీ యాత్రికులు
- ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా మంత్రి లోకేశ్‌కు తెలిపిన బాధితులు
- అందరినీ సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువస్తామని హామీ ఇచ్చిన లోకేశ్

# బాబు వ్యూహం
# మారితేనే నిధుల వరద..!

- అప్పుడు ఎంత సాయం చేసినా.. పెదవి విరుపులే కనిపిస్తాయి
- పోలవరానికి నిధులు, అమరావతి నిర్మాణం వంటివాటిపై స్పందించారు
- రాష్ట్రంలో నిధుల వరద పారేలా కనిపించడం లేదని అంటున్నారు
- పైగా గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని.. చంద్రబాబు పదే పదే చెబుతున్నారు
- రెండు రోజులు తిష్టవేసి అయినా.. నిధులు సాధించాలని పరిశీలకులు చెబుతున్నారు



అమరాతి : బుడమేరు వరదతో లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పుడు ఏలేరు రిజర్వాయర్‌కు పోటెత్తిన వరద లతో 62 గ్రామాల్లోనూ అంతే సీన్ కనిపిస్తోంది. దీనిలో పిఠాపురం నియోజకవర్గం కూడా ఉండడం గమనా ర్హం.

### వారికి ప్రధాని మోదీ రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించారు: కిషన్ రెడ్డి

2


- వయోవృద్ధులకు మోదీ ఆపన్నహస్తం అందించారన్న కిషన్ రెడ్డి
- పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా ప్రయోజనం కలుగుతుందన్న కేంద్రమంత్రి
- ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ : 70 ఏళ్లు దాటిన వారందరికీ ప్రధాని నరేంద్రమోదీ రూ.5 లక్షల ఆరోగ్య బీమాను కల్పించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

# ఎస్సీ వర్గీకరణ...
# ఏపీలో అలా.. తెలంగాణలో ఇలా.. !

- ఎలా వర్గీకరించాలన్న విషయం పై ఏపీ సీఎం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు
- ఎవరికీ ఇబ్బందులు లేకుండా.. వ్యవహరించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు
- ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు
- రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు




హైదరాబాద్ : ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుకూలంగా ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన అవసరం సమయం రెండూ రాష్ట్రాలకు ఏర్పడ్డాయి. ఈ విషయంలో రాష్ట్రాలకు స్వేచ్ఛను ఇస్తూ.. సుప్రీంకోర్టు నిర్ణయించిన విషయం తెలిసిందే. మిగతా..2లో

### చిన్న పరిశ్రమల నిర్వాహకులకు
## చంద్రబాబు గుడ్ న్యూస్


2లో

- కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలు కేటాయిస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు
- రాష్ట్ర ప్రభుత్వం తరఫున వంద కోట్లు ఇస్తామని ప్రకటించిన చంద్రబాబు
- కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాంప్ కార్యక్రమాన్ని అక్టోబర్ 2న ప్రారంభిస్తామని వెల్లడించిన సీఎం చంద్రబాబు

అమరావతి: క్రెడిట్ గ్యారంటీ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధుల్లో వంద కోట్ల మిగతా..2లో

### ఆంధ్ర ఓటర్లను బీఆర్ఎస్ కు దూరం చేసే కుట్ర జరుగుతోంది: కౌశిక్ రెడ్డి



- సెటిలర్లు అంటే తమకు చాలా గౌరవమన్న కౌశిక్ రెడ్డి
- కేసీఆర్ పాలనలో సెటిలర్లకు ఇబ్బందులు కలగలేదని వ్యాఖ్య
- రేవంత్ నీచ రాజకీయాల వల్ల సెటిలర్లు ఇబ్బందులు పడుతున్నారని విమర్శ

హైదరాబాద్ : ఆంధ్ర సెటిలర్లను తమ పార్టీకి దూరం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సెటిలర్లకు ఏనాడు ఇబ్బందులు మిగతా..2లో

# తేనె తుట్టె కదిపిన కాంగ్రెస్..!!


- రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి
- భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడు రిజర్వేషన్లను రద్దు చేసామన్న రాహుల్
- కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడిగా, ఆ పార్టీ ప్రతిపక్ష నేతగా ఆయన ఈ వ్యాఖ్యలు కలకలం
- రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది




ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి అట్టడుగు వర్గాలకు నిజమైన సాధికారత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతపై ప్రశ్నలను లేవనెత్తారు. రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి అంటూ ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పట్టినట్టయింది. అవకాశం ఇస్తే రిజర్వేషన్ విధానాలను రద్దు చేయడానికి లేదా వాటి ప్రయోజనాల్లో కోత పెట్టడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంటుందనే భయాలను రేకెత్తించింది.

ఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల అమెరికాలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో చేసిన ప్రసంగం క్రమంగా వివాదాలకు కేంద్ర బిందువు అవు తోంది. రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపు తున్నాయి. రాజకీయ వేడిని రాజే శాయి. గ్రాండ్ ఓల్డ్ పార్టీని ఆత్మ రక్షణలోకి నెట్టే శాయి. తన అమెరికా పర్యటన సందర్భంగా జార్జ్‌టౌన్ యూనివర్శిటీని సందర్శి ంచారు రాహుల్ గాంధీ. అక్కడి విద్యా ర్థులను కలిశారు.

### డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులకు హరీశ్ రావు సూచన


2లో

- డీజీపీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్న హరీశ్ రావు
- గతంలో రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి వెళితే పోలీసులను తిట్టారని ఆరోపణ
- తప్పు చేయాలని రేవంత్ రెడ్డి చెప్పినా చట్టబద్ధంగా వ్యవహరించాలని హితవు

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను గుడ్డిగా అనుసరించవద్దని డీజీపీ, పోలీసు మిగతా..2లో

# రేవంత్ చూపు 'అధినేత' వైపే..
# 'కుట్ర' నిజమైతే కష్టమే !



హైదరాబాద్ : తెలంగాణలో చోటు చేసుకున్న పరిణామాలు.. మరో సారి తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. రాజ కీయంగా వివాదాలు లేని రాష్ట్రం లేదు. కానీ, ప్రజల సెంటిమెంట్లను మరోసారి రెచ్చగొట్టే క్రతువు ఇప్పుడు రాజ కీయ దుమారానికి దారి తీస్తోంది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన నాన్ లోకల్-లోకల్ మిగతా..2లో

## కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని సుప్రీంకోర్టు చెప్పింది...

# సీఎంగా కొనసాగే హక్కు లేదు

ఢిల్లీ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని, ఆయనపై అభియోగాలు చెల్లుబాటు అవుతాయని సుప్రీంకోర్టు చెప్పిందని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... షరతులతో కూడిన బెయిల్ రావడం పెద్ద విశేషం కాదన్నారు. తదుపరి విచారణ ఉంటుందని గుర్తు చేశారు. త్వరలో ఆయనకు శిక్షపడటం ఖాయమన్నారు. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, మధుకోడా వంటి ముఖ్యమంత్రుల జాబితాలో కేజ్రీవాల్ కూడా చేరారన్నారు. ఆయన బెయిల్‌పై బయటకు వచ్చినా మళ్లీ శిక్ష అనుభవించేందుకు జైలుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కేజ్రీవాల్‌కు సీఎంగా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రిగా చేయాల్సిన పని చేయలేనప్పుడు ఇక ఆ పదవి ఎందుకని ప్రశ్నించారు.

సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదు: గౌరవ్ భాటియా

ఢిల్లీ మద్యం పాలసీ అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అరవింద్ కేజ్రీవాల్ తన ముఖ్యమంత్రి పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదో చెప్పాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ప్రశ్నించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ రావడం పట్ల 'నిజాయతీ గెలిచింది' అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన ట్వీట్‌పై ఆయన మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీకి నైతికత లేదన్నారు. కేజ్రీవాల్ తన పదవిని ఎందుకు వదులుకోవడం లేదో చెప్పాలని నిలదీశారు. బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించదన్నారు. అవినీతిపరుడైన కేజ్రీవాల్ ఎప్పటికైనా తలవంచక తప్పదని హెచ్చరించారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని త్వరలో ప్రజలే డిమాండ్ చేసే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు. కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చారని గుర్తించాలన్నారు. కేజ్రీవాల్ ప్రస్తుతం నిందితుల కేటగిరీలో ఉన్నారని పేర్కొన్నారు. ఆయన పాస్‌పోర్ట్ కోర్టు వద్దనే ఉంటుందని, ఆయన విదేశాలకు వెళ్లలేరని చురక అంటించారు.

## వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీ రేట్లను తగ్గిస్తుందా? అంటే, అందుకు తొందరపడం లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండటంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కూడా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాల ఉన్నాయి. దీంతో భారత్ కూడా వడ్డీ రేట్లను తగ్గించవచ్చుననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో... సింగపూర్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరమ్ 2024'లో పాల్గొన్న శక్తికాంతదాస్ మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ వడ్డీ రేట్లను తగ్గించేందుకు తాము తొందరపడటం లేదన్నారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న తమ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అయితే తమ లక్ష్యం 4 శాతంగా ఉందన్నారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాలలోనూ దీనిపై చర్చించామన్నారు. ద్రవ్యోల్బణం అంశంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అన్నారు. కరోనా తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయటపడి వేగంగా పుంజుకుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతం జీడీపీ వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంతదాస్ ఆందోళన వ్యక్తం చేశారు.

## కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో కీలక పరిణామం

ఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్ ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో ఇవాళ (శుక్రవారం) కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌పై నార్కో అనాలిసిస్ టెస్ట్ నిర్వహించేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు నిరాకరించింది. నిందితుడు సంజయ్ రాయ్ కొన్ని వాస్తవాలను దాస్తున్నాడని, పాలిగ్రాఫ్ టెస్టులో ఈ విషయం ప్రతిబింబించిందని సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. అందుకే నార్కో అనాలిసిస్ టెస్ట్ చేయాలనుకుంటున్నామని, ఈ మేరకు అనుమతి ఇవ్వాలంటూ కోల్‌కతాలోని సీల్దా కోర్టును ఇవాళ ఉదయం సీబీఐ కోరింది. అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం నార్కో అనాలిసిస్ టెస్టుకు అభ్యంతరం వ్యక్తం చేసింది. సీల్దా కోర్టు న్యాయమూర్తి సంజయ్ రాయ్‌తో మాట్లాడిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ నిజం చెబుతున్నాడో లేదో క్రాస్-చెక్ చేయడానికి నార్కో అనాలిసిస్ టెస్ట్ చేయాలనుకున్నామని సీబీఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. అతడు చెప్పే విషయాలను ధృవీకరించడానికి నార్కో పరీక్ష తమకు సాయపడుతుందని సదరు అధికారి తెలిపారు. నార్కో అనాలిసిస్ టెస్ట్‌లో సోడియం పెంటోథాల్ అనే డ్రగ్‌ను వ్యక్తి శరీరంలోకి ఇంజెక్ట్ చేస్తారని, మైకం కలిగించే స్థితికి తీసుకెళ్లి ఆలోచనలను తటస్థీకరిస్తారని సీబీఐ అధికారి ఒకరు చెప్పారు. నార్కో అనాలిసిస్ టెస్టులు జరిపిన ఎక్కువ సందర్భాల్లో నిందితులు అసలైన సమాచారాన్ని ఇస్తారని తెలిపారు. కాగా ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్ ఆగస్టు 10న అరెస్టు అయ్యాడు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ఏకైక నిందితుడిగా ఉన్న అతడు ప్రస్తుతం కోల్‌కతా ప్రెసిడెన్సీ జైలులో ఉన్నాడు. అతడి బెయిల్ పిటిషన్ గతవారమే తిరస్కరణకు గురైంది. కోర్టు అతడి కస్టడీని సెప్టెంబర్ 20 వరకు పొడిగించింది. కాగా ఈ కేసులో ఫోరెన్సిక్ ఆధారాలపై సీబీఐ దృష్టి సారించింది. బాధిత వైద్యురాలి శరీరంపై ఉన్న గాట్ల గుర్తులతో సరిపోల్చేందుకు సీబీఐ గురువారం రాయ్ నుంచి దంత ముద్రలు, లాలాజల నమూనాలను సేకరించింది.

## వారికి ప్రధాని మోదీ రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించారు: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారన్నారు. అందుకే ఈ ఆరోగ్య బీమాను తీసుకువచ్చారని తెలిపారు. దీంతో పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రానున్న రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుందన్నారు. దీంతో తెలంగాణ నుంచి మరో 10 లక్షలమంది వయోవృద్ధులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 70 ఏళ్లు దాటిన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక గుర్తింపులు కార్డులు ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5 లక్షల టాప్ అప్ కవర్ ఇవ్వనున్నట్లు చెప్పారు. వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు ప్రధాని మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 16న మరో రెండు కొత్త వందేభారత్ రైళ్లు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నాగపూర్-హైదరాబాద్, దుర్గ్-విశాఖ మధ్య రెండు వందేభారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నట్లు చెప్పారు. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచి అత్యధిక వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు చెప్పారు.


## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులను సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్



ఢిల్లీ: కేదార్ నాథ్ లో చిక్కుకున్న దాదాపు 20 మంది ఏపీ యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా వారు అక్కడ చిక్కుకుపోయారు. తమ సమస్యను యాత్రికులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా మంత్రి లోకేశ్ కు తెలియజేశారు. భోజనం కూడా దొరక్క ఇబ్బంది పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ సురక్షితంగా తిరిగి వచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. "కేదార్ నాథ్?లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నాం. ఈ లోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరాం. కేదార్ నాథ్ లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండండి" అని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. మరోవైపు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులకు ఫోన్‌చేసి మాట్లాడారు. అక్కడి నుంచి సురక్షితంగా తరలించేందుకు అధికారులతో మాట్లాడామని, యాత్రికులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బాబు వ్యూహం మారితేనే నిధుల వరద..!


మొదటి పేజి తరువాయి



దీంతో చంద్రబాబు ఆయా ప్రాంతాల్లో ఎక్కడకు వెళ్లినా.. సాయం కోసం అర్థిస్తున్న చేతులే కనిపిస్తున్నాయి. తమను ఆదుకోవాలన్న ఆవేదనే వినిపిస్తోంది. అధికారం చేపట్టిన మూడు మాసాల్లోనే ఇంత విపత్తును ఎదుర్కొనాల్సి రావడం నిజంగానే.. ఎంత అనుభవం ఉన్న నాయకుడికైనా ఇబ్బందే. పైగా గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని.. చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా.. కష్టం లో ఉన్నవారికి ఇవన్నీ కనిపించవు. వారికి కావాల్సింది చేయాల్సిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు తన వ్యూహం మార్చుకుంటే తప్ప.. రాష్ట్రంలో నిధుల వరద పారేలా కనిపించడం లేదని అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం కేంద్రంలో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు..అ నేక సందర్భాల్లో ఢిల్లీ వెళ్లారు. పోలవరానికి నిధులు, అమరావతి నిర్మాణం వంటివాటిపై స్పందించారు. అయితే..ఇప్పుడు ఆ రెంటికీ మించిన కష్టంలో ప్రజలు వున్నారు. వీరిని ఇప్పుడు సంతృప్తి కర స్థాయిలో ఆదుకోకపోతే.. చంద్రబాబుకు డ్యామేజీ మిగిలిపోతుంది. వచ్చే నాలుగున్నరేళ్లు.. ఆయన ఏం చేశారు.. ఏం చేస్తారు? అనేది ఎలా ఉన్నా.. ఇప్పుడు ప్రజలకు వచ్చిన కష్టం తీర్చడం ముఖ్యం. ఈ నేపథ్యంలో కేవలం నివేదికలు ఇచ్చి మౌనంగా ఉంటే కుదరదని, నేరుగా ఢిల్లీకి వెళ్లి అవసరమైతే.. రెండు రోజులు తిష్టవేసి అయినా.. నిధులు సాధించాలని పరిశీలకులు చెబుతున్నారు. నిజానికి ఇప్పుడు చంద్రబాబు చేతిలో 15 మంది ఎంపీలు ఉన్నారు. మిత్రపక్షాలు జనసేనకు ఇద్దరు, బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. వీరందరినీ కలుపుకొని ఆయన ఢిల్లీకి వెళ్లి కూర్చుంటే తప్ప.. ఆయన ఆశించిన విధంగా నిధులు వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర బృందాలు వచ్చి.. అవి సిఫారసులు చేసి.. ఆ తర్వాత నిధులు తెచ్చుకుందామంటే.. పుణ్యకాలం గడిచిపోతుంది. దీంతో ప్రజల్లో అసంతృప్తి ప్రబలుతుంది. అప్పుడు ఎంత సాయం చేసినా.. పెదవి విరుపులే కనిపిస్తాయి. కాబట్టి.. చంద్రబాబు గేర్ తో పాటు వ్యూహం కూడా మార్చుకుంటే పని జరుగుతుందని అంటున్నారు పరిశీలకులు.

# ఎస్సీ వర్గీకరణ.. ఏపీలో అలా.. తెలంగాణలో ఇలా.. !

మొదటి పేజి తరువాయి





అయితే.. ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రం తేల్చి చెప్పింది. అన్ని వర్గాల ను ప్రాధాన్య అంశంగా తీసుకుని.. వర్గీకరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇదేసమయంలో రాజకీయ జోక్యానికి తావు ఉండరాదని కూడా స్పష్టం చేసింది. ఇదేసమయంలో తేడావస్తే.. తాము జోక్యం చేసు కుంటామని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం దీనిపై అధ్యయనం చేస్తోంది. ఎలా వర్గీకరించాలన్న విషయం పై ఏపీ సీఎం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. జిల్లాలను యూనిట్‌గా తీసుకుని ఏపీలో వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. దీనికి కారణం.. కొన్ని కొన్ని జిల్లాల్లో మాల సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. మరికొన్ని చోట్ల మాదిగలు ఎక్కువగా ఉన్నారు. దీంతో వారిలో ఎవరికీ ఇబ్బందులు లేకుండా.. వ్యవహరించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే.. ఇప్పుడు తెలంగాణ విషయానికి వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలో మాదిగ సమాజం ఎక్కువగా ఉన్నందున.. ఎక్కువ మందికి మేలు చేయాలన్న సంకల్పం ఉండి ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వం వహించనున్నారు. మొత్తం ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఆరుగురిలో దామోదర రాజనరసింహ(ఎస్సీ), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(ఓసీ), పొన్నం ప్రభాకర్(బీసీ), సీతక్క(ఎస్టీ), మల్లు రవి(ఎంపీ-ఎస్సీ)లు ఉన్నారు. వీరు అధ్యయనం చేసి.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన నివేదికను రూపొందిస్తారు. దీనిని అసెంబ్లీలో పెట్టి ఆమోదించిన తర్వాత.. వర్గీకరణకు శ్రీకారం చుడతారు. అయితే.. అభ్యంతరాలు.. సూచనలు అనేవి ఈ కమిటీకే చెప్పాల్సి ఉంటుంది. అదేసమయంలో ఈ కమిటీ ఎస్సీ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటుంది.

# తేనె తుట్టె కదిపిన కాంగ్రెస్..!!

మొదటి పేజి తరువాయి

వారిని ఉద్దేశించి ప్రసం గించారు. ఆ సమయంలో రిజర్వేషన్ల అంశం ప్రస్తావనకు వచ్చింది. భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడు రిజర్వేషన్లను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ తేల్చి చెప్పారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవనీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడిగా, ఆ పార్టీ ప్రతిపక్ష నేతగా ఆయన ఈ వ్యాఖ్యలు కలకలం రేపాయి. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గ్లాంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫూటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూరు?లుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ చేసిన తాజా వ్యాఖ్యలపై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి అట్టడుగు వర్గాలకు నిజమైన సాధికారత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతపై ప్రశ్నలను లేవనెత్తారు. రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి అంటూ ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పట్టినట్టయింది. అవకాశం ఇస్తే రిజర్వేషన్ విధానాలను రద్దు చేయడానికి లేదా వాటి ప్రయోజనాల్లో కోత పెట్టడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంటుందనే భయాలను రేకెత్తించింది. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం సామాజిక సమతౌల్యాన్ని దెబ్బతిస్తుందనే ఆందోళనలకు ఆజ్యం పోసినట్టయింది. దశాబ్దాలుగా ఆర్థిక, సామాజిక సంస్కరణలు ఉన్నప్పటికీ, కుల ఆధారిత అసమానత అనేది ఇంకా కొనసాగుతోందనేది కఠోర సత్యం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల.. వారికి ఎంతో ప్రయోజనకారిగా, ఆ అసమానతలను తొలగించేదిగా ఉంటూ వస్తోంది. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యాలలో అవకాశాలను కల్పిస్తోంది. కులం, సామాజిక, ఆర్థిక స్థితి అనేది- కోట్లాది మందికి విద్య, ఉపాధి, ప్రాథమిక హక్కుల రంగాల్లో సమాన అవకాశాలను కల్పించలేకపోతోంది. అలాంటి సందర్భంలో ఆ సామాజిక వర్గాల వారికి సాధికారత కోసం చారిత్రక తప్పులను సరిదిద్దడం అవసరం. ఈ సమానత్వం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక విధానపరమైన నిర్ణయాలను తీసుకుంటోంది. దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశపెడుతోంది. ఆ అసమానతలను తొలగించడానికి కృషి చేస్తోంది. 2005 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 93వ సవరణ.. రాజ్యాంగబద్ధంగా మైనారిటీ సంస్థలకు లభించాల్సిన రిజర్వేషన్ల నుంచి మినహాయించింది. ఈ చర్య చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సామాజిక వర్గాల కంటే మైనారిటీలకు అనుకూలంగా ఉండటం ద్వారా రాజకీయ లబ్దిని పొందే ప్రయత్నంగా భావించారు. దీనికితోడు- అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ, జామియా మిలియా ఇస్లామియా వంటి ప్రభుత్వ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేయడం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉన్నత విద్యను మరింత దూరం చేసింది.

అన్ని సామాజిక వర్గాల వారి విస్తృత ప్రయోజనాల కంటే కూడా మైనారిటీల బుజ్జగింపునకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్టయింది. రాహుల్ గాంధీతో సహా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఓట్లను, ముఖ్యంగా ముస్లింలను ఏకం చేస్తూ హిందూ సామాజిక వర్గాల వారిని విభజించడానికి రిజర్వేషన్లను ఒక సాధనంగా చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఉద్దేశపూరకమా? కాదా? అనేది పక్కనపెడితే దేశంలో అన్ని సామాజిక వర్గాల విస్తృత ప్రయోజనాల భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే చర్చల తెర తీసింది. భవిష్యత్తులో రిజర్వేషన్లను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిజంగా భావిస్తోన్నట్టయితే- అది దేశ సామాజిక నిర్మాణాన్ని పతనం చేస్తుందనే ఆందోళనలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ- న్యాయబద్ధత సాధించిన అనంతరం రిజర్వేషన్లను రద్దు చేయడం అనే భావన ఓ సమస్యాత్మకమైనదే. అతి పెద్ద ప్రజాస్వామ్య, వైవిధ్య భరిత సమాజంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనే ఆలోచన రావడం.. దశాబ్దాల పురోగతికి విఘాతంలా మారే ప్రమాదం లేకపోలేదు. దీనివల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన వాళ్లు.. మరింత అణచివేతకు గురి అవుతారు.


## చిన్న పరిశ్రమల నిర్వాహకులకు చంద్రబాబు గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

రూపాయలను చిన్న పరిశ్రమలకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ నిధికి రూ.900 కోట్లు అందుతాయని చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) లకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇవ్వడానికి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిశ్రమలకు చేయూత అందించడానికి ఈ నిధి ఉపకరిస్తుందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఎంఎస్ఎంఈల ప్రోత్సాహకానికి త్వరలో కొత్త విధానాన్ని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉండేలా టీసీఎస్ రూపొందిస్తున్న ఎంఎస్ఎంఈ వన్ యాప్ ను రెండు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. చిన్న పరిశ్రమల కోసం ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎంఎస్ఎంఈ పార్కుల చొప్పున 50 పార్కులను రంగాల వారీగా అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల డేటా బ్యాంక్ కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రైజింగ్ అండ్ యాక్సెలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమాన్ని అక్టోబర్ 2న ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టెక్నాలజీ సెంటర్ ను కొప్పర్తికి మార్చారని, దాన్ని తిరిగి అమరావతికి తీసుకువస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ప్రాతిపదికన డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీసర్ (డీఎఫ్‌వో) కార్యాలయం హైదరాబాద్ లో ఉండటంతో ఎంఎస్ఎంఈలకు అనుమతుల కోసం అక్కడికి వెళ్లాల్సి వస్తోందని, అందుకే విజయవాడలో డీఎఫ్ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఆంధ్ర ఓటర్లను బీఆర్ఎస్ కు దూరం చేసే కుట్ర జరుగుతోంది: కౌశిక్ రెడ్డి

మొదటి పేజి తరువాయి





కలగలేదని చెప్పారు. సెటిలర్ల కాలిలో ముల్లు గుచ్చుకుంటే తన పంటితో తీస్తానని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలంటే కేసీఆర్ కు, బీఆర్ఎస్ నేతలకు గౌరవమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీచమైన రాజకీయాల వల్ల సెటిలర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సెటిలర్స్ అనే పదాన్ని తాను వాడలేదని... తాను ఆంధ్రా అనే పదాన్ని వాడి ఉంటే... అది తనకు, అరికెపూడి గాంధీకి వ్యక్తిగతమని కౌశిక్ రెడ్డి చెప్పారు. సెటిలర్లను కేసీఆర్ కంటికి రెప్పలా చూసుకున్నారని... అందుకే హైదరాబాద్ లో సెటిలర్స్ అంతా బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు కూడా తన స్థాయికి దిగజారిపోయారని కౌశిక్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ రౌడీయిజాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం దౌర్జన్యం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేంత వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. పోలీసుల అండతో ప్రభుత్వాన్ని నడపలేరని చెప్పారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు. తనకు అండగా నిలిచిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.

## డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులకు హరీశ్ రావు సూచన

మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. కోకాపేటలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... డీజీపీ అనేది అత్యున్నత స్థాయి, గౌరవప్రదమైన పోస్టు అని, ఈ పదవిలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రేవంత్ రెడ్డి గురించి తెలిసిందేనని... గతంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేయడానికి వెళితే పోలీసులను తిట్టారని ఆరోపించారు. ఆ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారాయని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. కాబట్టి రేవంత్ రెడ్డి మాటలను అనుసరించవద్దని కోరారు. తప్పు చేయాలని రేవంత్ చెప్పినా చట్టబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. నిన్న అరికెపూడి గాంధీని ఆపకుండా... ఈ రోజు తమను ఆపడం ఏమిటని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి ఇంటికి పంపించి దాడి చేయించినప్పుడు లా అండ్ ఆర్డర్ ఏమైందో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి విసిరే ప్రతి రాయి తమకు పునాదిరాయిగా మారుతుందన్నారు. రాళ్ల దాడులకు భయపడతామని అనుకుంటే పొరపాటు అన్నారు. పోరాటాలు తమకు కొత్తేమీ కాదన్నారు. తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తామన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అన్నీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఒక సమస్య నుంచి తప్పించుకోవడానికి మరో సమస్యను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి రాజకీయం కంటే రాష్ట్రం ముఖ్యమన్నారు.

## రేవంత్ చూపు 'అధినేత' వైపే.. 'కుట్ర' నిజమైతే కష్టమే !

మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు.. క్షేత్రస్థాయిలో ప్రభావం చూపి తే.. అవి మరో ఉద్యమానికి దారి తీసే అవకాశం లేకపోలేదని.. ప్రభుత్వం భావిస్తోంది. అందుకే.. ముందుగానే అలెర్ట్ అయింది. ఒకవైపు ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయ పోరాటం చేస్తున్న బీఆర్ ఎస్.. ఇలాంటి సమయంలో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా మారింది. దీని వెనుక ఏదో దురుద్దేశం ఉందని కూడా చర్చ సాగుతోంది. రేవంత్‌రెడ్డి సర్కారు కూలిపోతుందని.. మూణ్ణాళ్ల ముచ్చటేనని బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గతంలోనే కాదు.. ఆయన మీడియా ముందుకు ఎప్పుడు వచ్చినా వినిపిస్తున్న మాట.

అయితే.. ఈ వ్యాఖ్యలను అందరూ లైట్ తీసుకున్నారు. మరోవైపు.. కేసీఆర్ ఏమైనా చేయొచ్చన్న భావన ఉందేమో.. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించారన్నవాదన వినిపించింది.

ఈ ఫిరాయింపులపైనే బీఆర్ ఎస్ న్యాయ పోరాటం చేస్తోంది. అయితే.. ఈ విషయం ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో పాడి కౌశిక్‌రెడ్డి %--%స్థానికేతరులకు అసెంబ్లీలో చోటు లేదు%--% అని వ్యాఖ్యానించడం.. కలకలం రేపింది. ఆ వెంటనే సీఎం రేవంత్ కూడా రియాక్ట్ అయ్యారు. స్థానికేతరుల ఓట్లు కావాలికానీ.. సీట్లు ఇవ్వకూడదా? అని ఆయన నిలదీశారు. ఇంతలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి బీఆర్ ఎస్ నేతలు పిలుపునిచ్చారు. దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు అడుగులు వేసింది. అయితే.. ఇప్పుడు అసలు స్టోరీపై సీఎం దృష్టి పెస్తోంది.ట్టినట్టు తెలు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని వ్యూహాత్మకంగా మాజీ సీఎం రంగంలోకిదింపారని ఆయన భావిస్తున్నారు. కేసీఆర్ చెప్పకుండా.. ఇలాంటి వ్యాఖ్యలు చేసే ధైర్యం.. సాహసం పాడికి లేవని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక.. అధినేతే ఉన్నారని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు.. రాష్ట్రంలో మరోసారి నాన్ లోకల్-లోకల్ ఉద్యమం తీసుకు వస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుట్ర నిజమైతే.. కేసీఆర్‌ను సైతం అరెస్టు చేసేఅవకాశం ఉందని పార్టీ వర్గాల మధ్య చర్చగా మారింది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



# ఏచూరికి న్యాయవాదుల సంతాపం


### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కాడ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగు బిడ్డ అయిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ ఏమర్జెన్సీ కాలంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా ఏచూరి అరెస్టయ్యారని, ఆ తరువాత సి.పి.ఎం. నేతగా ఎదిగి పార్టీలో అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యత నిర్వర్తించారని, ఉత్తమ పార్లమెంటేరియన్ గా ప్రశంసలు పొందారని, పార్టీలకు అతీతంగా ఆయన అభిమానులను సంపాయించుకున్నారని కొనియాడారు. ఇందిరా గాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఏచూరి, మారిన పరిస్థితుల్లో. బి.జె.పి. ని నిలువరించటానికి యు.పి.ఏ. ఏర్పాటులో సోనియా గాంధీతో ఆ తరువాత ఇండియా కూటమిలో రాహుల్ గాంధీతో కలిసి పని చేశారని ఆయన మూడు తరాలకు ప్రతినిధి అని అన్నారు. తొలుత ఏచూరి మృతికి సంతాప సూచకంగా 2 నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర రావు, కోశాధికారి అరకల కరుణాకర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, (ఐలు) బాధ్యులు జె.శివరాం ప్రసాద్, గడిదేసి కాంతయ్య, కె.పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వై.బాబురావు, వి.వి. సుధాకర్ రావు, వి.పురుషుత్తం రావు, ఆర్. విజయ్ కుమార్, జీ. వి.కె. మనోహర్, ఏ.రాం ప్రసాద రావు , జె. గోపి కృష్ణ, దుండ్ర రమేష్, జి. రామ్మూర్తి, అడపాల మహాలక్ష్మీ, న్యాయవాదులు మునిగడప వెంకన్న, కె. మురళీధర్, కె. శ్రీధర్, డి. రాజేందర్, నన్నెబొయిన రాంబాబు, మురళి కృష్ణ, శేషావతారం, బి. మంగిలాల్, మల్లెల ఉషారాణి, రావిలాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వరదబాదితులకు టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆర్థికసహాయం

### రూ.50,500/- ల డిడిని కలెక్టర్ కు అందజేసిన యూనియన్ బాద్యులు యూనియన్ సభ్యులను అభినందించిన జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** వరదప్రభావతంతో తల్లడిల్లిపోయిన ప్రాంతాలను, ప్రజలను ఆదుకునేందుకు ప్రతిఒక్కరు స్పందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో మహబూబాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ స్పందించారు. జర్నలిస్ట్ లుగా బాదలో ఉన్న జనంకోసం ఎంతచేతనయితే అంత ఆర్థికసహాయం చేయాలని యూనియన్ బాద్యులను, సభ్యులను కోరారు. 91మంది యూనియన్ సభ్యులు స్పందించి ఎవరి శక్తిమేరకు వారు ఆర్థికచేయూతను అందించారు. మొత్తం రూ.60,500/- లు సమీకరించగా, అందులో రూ.10వేలు వరదతాకిడికి గురైన ఇద్దరు జర్నలిస్ట్ లకు అందించి, మిగతా రూ.50,500/- లను ముఖ్యమంత్రిసహాయనిధి పేరిట డిడి తీసి, 50,500 డిడి ని శుక్రవారం మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు అందజేసారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, జిల్లాసహాయకార్యదర్శి జిన్న లచ్చయ్య, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రియాజ్ పాషా, యూనియన్ బాద్యులు పిడమర్తి ఉపేందర్, యువరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. యూనియన్ సభ్యులను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే సంకల్పంతో టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆద్వర్యంలో జర్నలిస్ట్ లు చేసిన ఈ కార్యక్రమం అభినందనీయమని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ స్పందించి సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వార్త సేకరణకు వెళ్లిన సందర్భంలో కనిపించిన వరదబాదితుల కష్టాలు కంటతడి పెట్టించాయని, జర్నలిస్ట్ ల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో స్పందించి ఎంతో కొంత సహాయం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని, తాము చేసింది చిన్నసహాయమే అయినా ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.

# పిసిసి అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి తరలిరండి!!

### వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి!!







నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి నూతన అధ్యక్షునిగా ఈ నెల 15 ప్రమాణ స్వీకారం చేస్తున్న బొమ్మన మహేష్ గౌడ్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లాలోని వివిధ గౌడ సంక్షేమ సంఘం, గౌడ సోదరులు భారీ ఎత్తున తరలిరావాలని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు, తెలంగాణ పిసిసి అధ్యక్షునిగా గతంలో గౌడ కులానికి చెందిన మల్లికార్జున్ తర్వాత రెండవ పిసిసి గౌడ కులానికి చెందిన మహేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టడం యావత్ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు, గాంధీభవన్ లో జరిగే ప్రమాణ స్వీకారానికి వనపర్తి , నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట, మహబూబ్నగర్ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఈ కార్యక్రమానికి బీసీ బహుజన ఇతర కులాలు కూడా తరలిరావాలని ఆయన కోరారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గౌడు కు కాంగ్రెస్ పార్టీ నుంచి అరుదైన గౌరవం దక్కిందని కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన వర్గాల నాయకులకు పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి ఫలితంగా ఈ బాధ్యతలను అప్పజెప్పడం హర్షించదగ్గ విషయమని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు,

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

### షీ టీమ్స్ మరియు ఏ టి హెచ్ యు కార్యాలయాల్ని ప్రారంభించిన. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మారిన జిల్లా షీ టీమ్స్ మరియుAHTU(యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విభాగాలు, మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన TGWSW ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్ మరియు AHTU కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ప్రారంభించారు. మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కునే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు,మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలురద్దీగా ఉండే ప్రదేశాలలో,రైల్వేస్టేషన్,బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు. AHTU (మానవ అక్రమ రవాణాను) నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం. మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం,వారితో వెట్టిచాకిరీ చేయించడం,వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా జిల్లాలో ఏహెచ్టియు పని చేస్తుందని తెలిపారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏహెచ్టియు మరియు షీ టీం సిబ్బంది తిరుగుతుంటారని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో షీ టీం మరియు ఏహెచ్టియు బృందాలు కలిసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు,47 పెట్టీ కేసులు(రెడ్ హ్యాండెడ్),92 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్ మరియు 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్,ఆర్ఐలు సుధాకర్,రవి,లాల్ బాబు,కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సై జుబేదా బేగం,ఆర్ఎస్సై రమాదేవి మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



నాగర్ కర్నూల్ బ్యూరో**(గౌతమ్ న్యూస్):** ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. యాపర్ల జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా ఎన్నికైన పలుస శంకర్ గౌడ్ ను ఆయన ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలను విజ్ఞానవంతులు గా తీర్చిదిద్దడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం అంకిత భావంతో పనిచేసే ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. ఆ కోవలో ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేస్తూ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతి కోసం అంకిత భావంతో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు శంకర్ గౌడ్ అని కొనియాడారు. ముప్పై అయిదు సంవత్సరాలుగా ఆయన విద్యాశాఖకు అందిస్తున్న విశిష్టమైన సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయం అని పలువురు హెడ్మాస్టర్ లు ఉపాధ్యాయులు శంకర్ గౌడ్ ను ప్రశంసించారు. అనంతరం శంకర్ గౌడ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో కౌన్సిలర్ బ్రహ్మం,మాజీ సర్పంచులు విక్రంగౌడ్,తేజవర్ధన్,జయమ్మ,స్వరాజ్యం బాబురెడ్డి,మన్యం,ఉమ్మల్ల రాములు హెచ్ ఎం లు నరసింహారావు విష్ణువర్ధన్ రెడ్డి రమేష్ బాబు,విజయవర్ధిని,ప్రముఖకవి జనజ్వాల,మైనోద్దీన్ ఈశ్వర్ రెడ్డి,వెంకటేష్,బాలమ్మ,ఇందిర,ఆనంద్ రెడ్డి,మదుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్.ఎం.పి వైద్యుల మీద టీజీఎంసి ల దాడులు సరికాదు



నల్లబెల్లి **(గౌతమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ ఆర్.ఎం.పి- పి.ఎం.పి వైద్యులపై టీజీఎంసి ఎన్ఎంసి జిల్లా వైద్యాధికారులు టాస్క్ ఫోర్స్ దాడులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ దాడులేనని ఈ దాడులను వెంటనే బేషరతుగా నిలిపివేసి ఆర్ఎంపి వైద్యులపై పెట్టిన అక్రమ కేసులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు ఓ పక్క సీజనల్ వ్యాధులతో ప్రజలు మంచం పడుతుంటే వారికి మెరుగైన వైద్యం ఇప్పించాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ వైద్య యంత్రాంగం చేతులెత్తేస్తున్న తరుణంలో గ్రామాల్లో ఉండి ప్రజాసేవే పరమావధిగా ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యాలను అనారోగ్యం పాలు రాకుండా అందుబాటులో ఉండి ఎంతో కొంత వైద్యం చేస్తూ కాపాడుతున్న ఆర్ఎంపి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు దైవ సమానులను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఓపక్క బౌటంగా పేర్కొంటుంటే ఆర్.ఎం.పి పిఎంపి వైద్యులకు మరింత శిక్షణ ఇచ్చి ప్రజలకు సేవ చేసే విధంగా ముందుకు నడిపించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ జాతీయ మెడికల్ కౌన్సిల్ సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులపై దాడులు చేయడం ఆపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేసి జైలు పాలు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి తొలిమెట్టుగా ప్రజలు భావిస్తున్నారని ఆయన గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను 10 నెలల కాలంలోనే ప్రజలు గుర్తించారని రాబోయే స్థానిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కర్రుగాల్చి వాత పెడతారని ఆయన తెలిపారు పాలన అస్తవ్యస్తంగా మారిందని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి సైతం పూర్తిగా అమలు కాకపోవడం ప్రజా సమస్యలను గత ప్రభుత్వాల కంటే ఇంకా దిగజారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిష్కరించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా ఆరోగ్యం కాపాడేందుకు కార్పొరేట్ వైద్యానికి ప్రతి వ్యక్తికి చికిత్సకు సరిపోను నిధులను కేటాయిస్తే ఆ నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం పక్కకు పంపించి స్వాహా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో సామాన్య మానవుడికి ఖరీదైన వైద్యం అందకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో 340 జబ్బులను రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో కలిపి గొప్పలు చెప్పిందే తప్ప చేసింది ఏమీ లేదు 10 లక్షల రూపాయలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామని నీతులు పలికిన రేవంత్ రెడ్డి గత పది నెలల కాలంలో కార్పొరేట్ వైద్యశాలలలో ఆరోగ్య సెక్టార్కు సంబంధించిన కోట్ల రూపాయల నిధులు విడుదల చేయకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకంతో వైద్యం చేసుకోవాలంటే పేదవాడికి ఈ పథకం అందని ద్రాక్ష పండులా మారి కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ద్వారా వెళ్తే అక్కడ యజమాన్యం ఆరోగ్య శ్రీ కి సంబంధించిన పథకంలో డబ్బులు చెల్లింపు జరగడం లేదని డబ్బులు పెట్టుకొని వైద్యం చేయించుకోవాలని చెప్పకనే చెబుతున్నారని పలువురు ఆరోగ్యశ్రీ పథక బాధితుల ద్వారా బయటపడింది నిజం కాదా అన్నారు తరచు పదవులు రాజకీయాల కోసం పార్టీ ఫిరాయింపులపై దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు గత ప్రభుత్వాలు ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులపై ఏనాడు చేయని దాడులను నేడు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంతర్యం ఏమిటని ఆయన సూటి ప్రశ్న వేశారు.

# నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శం

### విజయేందర్ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలి. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శమని, ధనార్జనకు కాకుండా వైద్య వృత్తిని ప్రజా సేవగా మలుచుకున్న మహోన్నతవ్యక్తి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప, సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. నగరాలకు, పెద్ద పట్టణాలకే పరిమితమై వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చుకుంటున్న పరిస్థితిలో అందుకు బిన్నంగా కొత్తగూడెం పట్టణంలో వైద్యశాలను ప్రారంభించి పట్టణ ప్రజలకే కాకుండా మారుమూల ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజా వైద్యుడిగా పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. రోటరీ క్లబ్ భాద్యుడిగా విధులు నిర్వహించి పేదలకు విద్య, వైద్యం, గ్రామీణప్రతాల ప్రజలకు మౌలికవసతులు కల్పించారని అన్నారు. ప్రజాసేవకు అంకితమై పనిచేసేవారు అరుదుగా ఉంటారని అలాంటివారిలో విజయేందర్ రావు ప్రముఖుడని అన్నారు. అయన ఆశయాలకు ముందుకు తీసుకెళ్లేందుకు వైద్యులు, పట్టణ ప్రముఖులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పలువురు వైద్యులు గడిపెల్లి కనకరాజు, శంకర్ నాయక్, ఇరుకు బాబురావు ప్రముఖులు మద్దెల శివకుమార్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఇస్త్రీ షాప్ యజమాని ఆర్థిక సహాయం తో గుంతలు పూర్చుట !!



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి బస్టాండ్ సెంటర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గేటు ముందు నాలుగు రోజుల వర్ష ప్రభావం వల్ల పాఠశాల ముందు గుంటల మయంగా మారడం వల్ల పిల్లలు అందులో కిందపడడం చూసి ఇస్త్రీ షాపు పాఠశాల పక్కన యజమాని బోరుగడ్డ వరప్రసాద్ తన సొంత గ్రామం బేతంపూడి తాను సొంత డబ్బులతో ఒక ట్రక్కు మట్టి తెప్పించడం జరిగింది దానిని గ్రామ సిబ్బంది ఆ మట్టిని సదును చేయడం చేశారు దాన్ని చూసినా పాఠశాల పిల్లలా తల్లిదండ్రులు పాఠశాల యజమానులు కృతజ్ఞతలు తెలియజేశారు

# బిఆర్ఎస్ నాయకుల అరెస్టు



నల్లబెల్లి**(గౌతమ్ న్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ చలో హైదరాబాద్ పిలుపునివ్వడంతో మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసిన పోలీసులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు. అరెస్టు చేసిన బిఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే పై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలి. పాడికౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ , నిన్న సీపీ కార్యాలయం ఎదుట హరీష్ రావు నిరసన నేపథ్యం లో ఎక్కడికక్కడ ముఖ్య నేతలను అరెస్టు చేశారు శాంతిభద్రతలు పరిరక్షించడం అంటే ప్రతిపక్షాలను అక్రమంగా నిర్బంధించి అధికార పార్టీ నేతలను ఉసిగొల్పడం కాదని మండిపడ్డారు ప్రజా పాలన ముసుగులో నియంత పాలన సాగుతుందని అక్రమ అరెస్టు లతో, నిర్బంధాలతో పోరాటాలను అణిచివేయ్యలేరని హెచ్చరించారు..

# గణేష్ నవరాత్రుల సందర్భంగా కుంకుమార్చన!



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈరోజు శుక్రవారం టేకులపల్లి ఎక్స్ రోడ్ గణేష్ మండపం నందు పూజారి అజయ్ సాయి మంత్రోత్సవాలతో కుంకుమార్చనపూజ నిర్వహించడం జరిగింది వినాయకుని పూజిస్తే విశ్వాన్ని కొలిసినట్లే అని చెప్పారుఈ పూజ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమర్చన పూజా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గణనాధుని పూజలో పాల్గొనే అవకాశాన్ని ప్రతి ఒక్క ఆడబిడ్డకు కల్పించిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహణకు ఆడబిడ్డలు కృతజ్ఞతలు తెలిపారు



# విద్యార్థి దశ నుండే పంటల పై అవగహాన ఉండాలి

## జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల.



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నామాలపాడు ఈఎంఆర్ఎస్ స్కూల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ,కెవికె సైంటిస్ట్ క్రాంతి కుమార్ , మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ ,ఈఎంఆర్ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్ ఆధ్వర్యంలో ఏడవ తరగతి విద్యార్థి విద్యార్థులకు శుక్రవారం మొక్కలకు కావలసిన పోషకాలు ఇతర అంశాలపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ మరియు మట్టి పరీక్ష గురించి వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు చైతన్య పరచడం జరిగినది. విద్యార్థులందరూ రైతు బిడ్డలే కాబట్టి విద్యార్థులకు ఈ విషయం మీద చైతన్యపరిస్తే వారు తమకు తాము ఇంట్లో తమ తల్లిదండ్రులకు అవగహాన చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కెవికె మల్యాల సైంటిస్ట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తమ పొలంలో జిగ్జాగ్ పద్ధతిలో ఆఫ్ కిలో మట్టి వచ్చేవరకు మట్టి నమూనాలు సేకరించి మల్యాల ల్యాబ్ కు పంపించాలని చెప్పడం జరిగినది .మట్టి పరీక్ష చేయించుకోవడం వలన మట్టిలో ఎంత శాతం లో పోషకాలు,లభ్యమవుతున్నాయి .ఎంత మోతాదులో ఎరువులు వేయాలో ఎరువుల సూచిక ఉంటది .కాబట్టి దీని ద్వారా కూడా ఖర్చులు తగ్గించవచ్చు,అని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# కోయగూడెం సబ్ స్టేషన్ నందు మరమ్మతులు!!

టేకులపల్లి(గౌతమ్ న్యూస్): రైతులకు మరియువిద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా రెండవ శనివారంలో భాగంగా తేదీ:=14/09/2024 కోయగూడెం సబ్‌స్టేషన్ నందు మరమ్మతులు!!సమయం: 9:00 నుండి 11:00 వరకు మరమ్మత్తులు కలవు.కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరని బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య గారు తెలియజేశారు. అంతరాయం కలుగు గ్రామాలు కోయగూడెం ,సులానగర్ లచ్చగూడెం శాంతినగర్ కిష్టారం మద్రాస్ తండా హనుమ తాండ ,రాజు తండా ,రావులపాడు ,బావోజితండా , తూర్పు గూడెం ,చర్లపల్లి, వజ్జోని గూడెం ,చింతోని చిలక ,సంపత్ నగర్. కావున సహకరించగలరు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకే రక్షణ లేదు

# ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడిది

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : నిన్న హైదరాబాదులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య, ప్రజాస్వామ్యవాదులంతా దీనిని ముక్తకంఠంతో ఖండించాలి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అక్రమ అరెస్టునూ ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణలో కాంగ్రెస్ గుండాగిరి నడుస్తుంది,తెలంగాణలో ఆనాటి ప్రభుత్వం (బిఆర్ఎస్ )అధికారంలో ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటువంటి వాటిని ప్రోత్సహించలేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి ప్రభుత్వ వైఫల్యం కాదా, ఇది ముమ్మాటికి ఉన్మాద చర్య ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ఇలాంటి దాడులు మరలా జరుగుతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తిరగబడతారని గ్రహించాలని,దాడులకు పాల్పడిన గాంధీ మరియు వారి అనుచరులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని .ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ప్రజాప్రతినిధులు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్,నాయకులు గౌస్,లావుడియా సత్యనారాయణ, మండల పార్టీ, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎన్ ఎన్ జి ఓస్ కాలనీ డ్రై డే మరియు మెడికల్ క్యాంపుల ను పరిశీలించిన

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ డ్రైడే కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ పాల్గొని కాలనీవాసులతో మాట్లాడుతూ నీటి కుళాయిలను పంపు హౌస్ లను ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి బ్లీచింగ్తో శుభ్రపరచుకోవాలని, ఎక్కువ రోజులు నీరు నిలువ ఉన్నచో దోమలు గుడ్లు పెట్టి లార్వాలు తయారవుతాయి అలాగే బ్యాక్టీరియా వైరస్ అభివృద్ధి చెందే అవకాశం ఉంది కాబట్టి శుభ్రపరచుకోవాలని, కాలనీలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించి అన్ని రకాల మందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరిని పరీక్షించి మందులు ఉచితంగా అందించాలని, అలాగే శుక్రవారం 30 మందిని పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది అలాగే జ్వరం వచ్చిన నలుగురికి రక్త పూత నమూనాలు సేకరించి టి హబ్ కు పంపించడం జరిగింది పరిసరాల పరిశుభ్రత ఇంటి చుట్టూ చెత్త చెదారాలను ఉండకుండా చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అశ్విని మరియు ఆశలు యశోద రాధా కాలనీవాసులు పాల్గొన్నారు.

# కల్వకోల్ లో పెరుగుతున్న మరణాల సంఖ్య




### ఆందోళనలో గ్రామ ప్రజలు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి ప్రతినిత్యం రెండు నుంచి మూడు మరణాలు సంభవిస్తున్నాయని ఆ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కొల్లాపూర్ నియోజక వర్గంలోనే అతిపెద్ద గ్రామంలో అవతరించిన కల్వకోల్ లో వృద్ధులు, యువకులు, మహిళలు వయసుతో తేడా లేకుండా చనిపోవడం బాధాకరమైన విషయం ఇప్పటికైనా గ్రామ ప్రజలు గమనించి తమ తమ ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పునర్ పరిశీలించుకుంటూ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆసుపత్రులలో అన్నిరకాల రక్త పరీక్షలు సిటీ స్కాన్, ఎంఆర్ఐ, వంటి వసతులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోకుండా చివరి వరకు ప్రాణాలను వదిలిపెడుతున్నారని కొంతమంది ప్రజలు అంటున్నారు, వృద్ధుల వయసు చివరి స్థాయికి వచ్చినప్పటికీ చిన్న వయసుగల 20 నుంచి 30 సంవత్సరాల వయసు యువకులు ఈ మధ్యకాలంలో గ్రామాన్ని వదిలిపెట్టి అజ్ఞాతం వనంలోకి ఓడ పట్ల ప్రజలు తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు, కల్వకుల్ గ్రామ ప్రజలు గొప్ప మేధావులు తెలివి పరులు అయినా కూడా వెనక ముందు ఆలస్యం చేయకుండా కొన్ని కొన్ని విషయాల్లో ఎన్ని కంజలో ఉన్నారని ఇప్పటికే అనేక సర్వేలు ద్వారా తెలిసింది, ఉచితలకు పోకుండా ఆరోగ్యానికి కాపాడుకోవాలని ఇప్పటికైనా గ్రామ ప్రజలు గుర్తుంచుకోవాలని మార్పు రావాలని ఈ విషయాన్ని ప్రతి గ్రూపులో మీరు పంపించాలని గౌతమ్ న్యూస్ ఛానల్ దినపత్రిక రాష్ట్ర నెట్వర్క్ ఇంచార్జి రవిశంకర్ గౌడ్ ఆ గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు,

# గాంధీని అరెస్టు చేయకుంటే... రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తాం

### పోలీసులను అడ్డుపెట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
### రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
### ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
### తాజా మాజీ శివ్వంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో పోలీసులను అడ్డం పెట్టుకొని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన అరికెపూడి గాంధీ వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్త మండల పార్టీ ప్రెసిడెంట్ రమణ గౌడ్,ఆగ్రహం వ్యక్తం చేశారు. . గుండాలతో దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వదిలిపెట్టి మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అక్రమ కేసు నమోదు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎద్దేవా చేశారు. న్యాయబద్ధంగా నామినేషన్ వేసిన మాజీ మంత్రి హరీష్ రావుకు పిఎసి చైర్మన్ పదవి దక్కాల్సి ఉండగా, కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీకి ఇవ్వడం దురదృష్టకరమని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నేతలను వదిలి పెట్టమని, ఉద్యమనేత, తొలి సిఎం కేసీఆర్ కుటుంబం లక్ష్యంగా విమర్శలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తన మోసపూరిత విధానాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని సాధించిన నేతగా కెసిఆర్ కు ఉద్యమాలు కొత్త కాదని, మరింత రెట్టించిన ఉత్సాహంతో రాష్ట్ర ప్రజలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వివరించారు. , మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, లక్ష్మీ నరసయ్యకొండల్ ,దశరథ ,వజ్జ హరి ,సాయి , సందీప్,అజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ఇండ్లు ధ్వంసమైన కుటుంబాలను పరామర్శించిన న్యూడెమోక్రసీ బృందం

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామచంద్రపురం పంచాయతీలో రామగుండాల, పెంకు తండా, కొత్త తండా గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక ఇండ్లు దెబ్బ తిన్నాయి. కొన్ని ఇండ్లు పూర్తిగాను మరికొన్ని పాక్షికంగాను ధ్వంశమయ్యాయి. శుక్రవారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ బృందం పంచాయతీలో పర్యటించి బాధితులని పరామర్శించింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని



ఐలయ్య ప్రసంగిస్తూ కొత్తతండా పెంకుతండాలలో సుమారు 15 ఇండ్లు వర్షాలకు దెబ్బతిన్నాయని వారందరికీ ప్రభుత్వం నూతన ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారులు ఆ పంచాయతీలో 2,3 మాత్రమే కూలినట్లు రికార్డులో చూపిస్తున్నారని, సమగ్ర పరిశీలన జరిపి భారీ వర్షాల వలన ఇండ్లు దెబ్బ తిన్న వారందరినీ ఆదుకోవాలని ఆయన అన్నారు. పంటలు నష్టపోయిన వారిని సైతం ఇంతవరకు అధికారులు సందర్శించలేదన, వర్షాలకు



నష్టపోయిన పంట పొలాలన్నిటికీ నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

### బాధిత కుటుంబాలకునిత్యావసర సరుకులు అందజేత...

రామగుండాల, కొత్తతండా, పెంకుతండాలలో ఇండ్లు పూర్తిగా ధ్వంసమైన నాలుగు కుటుంబాలకు న్యూడెమోక్రసీ బృందం నిత్యవసర వస్తువులు బట్టలు అందజేసింది. బయ్యారంకు చెందిన దాతలు చల్లగుండ్ల గోపయ్య , కత్తి రమేష్ గార్ల సహకారంతో బియ్యం, పప్పు, మంచి నూనె, ఉల్లిగడ్డలు, చింతపండు, చద్దర్లు బట్టలు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బానోతు నరసింహ, పార్టీ ప్రజాసంఘాల నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, భూక్య రాము, గుగులోతు ధర్మ, సజ్జా జలేంధర్, చందనబోయిన ఉపేందర్, దొండ మల్లయ్య, గట్ల లచ్చయ్య, హరిచంద్, మాడే రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యావత్ ప్రపంచం మొత్తం భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ

### గణపతికి అత్యంత ప్రీతికరమైనది హెూమం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): భగవంతునికి చేసే అనేక సాంప్రదాయ కార్యక్రమాల్లో కెల్లా భగవంతుని అనుగ్రహం కొరకు ప్రతిరోజు అభిషేకాలు, అర్చనలు, సుప్రభాత సేవలు తదితర కార్యక్రమాలు అంటే చేస్తుండగా యావత్ ప్రపంచం మొత్తం భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఉత్సవాలలో ఒకటి గణపతి నవరాత్రి ఉత్సవాలు దీనిని పురస్కరించుకొని చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో గణపతిని పూజిస్తుంటారు. ఈ సందర్భంగా మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రముఖ వ్యాపారి చిత్రాల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీచే శుక్రవారం ఉదయం అర్చకులు ఎంవీ కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో మిధున్ కుమార్ చే గణపతి దేవుడికి హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. యజ్ఞ యాగాదులతో భగవంతుని కృపాకటాక్షాలు సులభంగా పొందవచ్చని పండితులు అన్నారు. ఈ కార్యక్రమంలో చీదిరాల జ్ఞానేశ్వర్ దంపతులు, మాధవరావు దంపతులు, శ్రీనివాస చారి దంపతులు, వెంకన్న దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు



న్యూ ఢిల్లీ(గౌతమ్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో ముఖ్యమంత్రి అర వింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.దీంతో తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడుదల కానున్నారు. జూలై నెలలో ఈడీ కేసులో కేజ్రీవాల్ కి సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆయన ఐదున్నర నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు. అక్టోబర్ 5న కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పై జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో అరెస్ట్, బెయిల్ పిటిషన్లపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో రెండు పిటిషన్లు వేశారు కేజ్రీవాల్. కేజ్రీవాల్ ని సీబీఐ చట్ట విరుద్ధంగా అరెస్టు చేసిందని, ఆయ నకు వ్యతిరేకంగా ఎటు వంటి ఆధారాలు లేవని అభిషేక్ మను సింఘ్వి అన్నారు. బెయిల్ ఇవ్వడం వల్ల ఎటువంటి ప్రమాదం లేదని ఇప్పటికే ఈ కేసులో సిసో డియా, కవిత సహా ఇతర నిందితులు బెయిల్ పై ఉన్నారని తెలిపారు. కేజ్రీవాల్ కి బెయిల్ మం జూరు చేయాలని కోరారు. కేజ్రీవాల్ బెయిల్ ను సీబీఐ వ్యతిరేకించింది. కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధంగా జరిగిందని, కేజ్రీవాల్ హక్కులకు భంగం కలిగేలా వ్యవహరించలేదని సుప్రీం కోర్టుకు సీబీఐ తెలిపింది. అరెస్ట్ కి సంబంధించి ట్రయల్ కోర్టు అనుమతి తీసుకున్నామని చెప్పింది. ట్రయల్ కోర్టుకు రిమాండ్ రిపోర్ట్ ద్వారా అరెస్ట్ కి గల కారణాలు తెలిపామని, కేజ్రీవాల్ కి వ్యతిరేకంగా చార్జ్ షీట్ దాఖలైందని, ఆయనకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయని సీబీఐ తెలిపింది. వాదనలు విన్న ధర్మాసనం చివరకు బెయిల్ మంజూరు చేసింది.

# వినాశనకర విధానాల వల్లే రైతు ఆత్మహత్యలు

### రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి
### రైతులందరికీ బేసరత్తుగా రెండు లక్షలు రుణమాఫీ ఇవ్వాలి
### వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా



వరంగల్ (గౌతమ్ న్యూస్): రైతుల వ్యవసాయం దివాలా తీసి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం పాలకుల వినాశనకర విధానాలేనని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతాంగాన్ని రక్షించి దేశాన్ని కాపాడాలంటే తక్షణమే కనీస మద్దతు ధరల చట్టం రైతు రుణముక్తి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ కమిటీ పిలుపుమేరకు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు పంటలు పండించడానికి అయ్యే ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి పంటల దిగుబడి తగ్గి పండిన పంట ధర లేక తెచ్చిన అప్పులు



కట్టలేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని కాపాడి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తగిన సహకారం అందించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలను రూపకల్పన చేసి రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టివేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలనైనా చిత్తశుద్ధితో అమలు చేస్తారని ఆశపడితే అది అడియాశగానే మిగులుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో లక్షలాది మంది రైతాంగం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దుచేసి మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలను తీసుకురావాలని సంవత్సరం పైగా పోరాడితే రాతపూర్వక హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను దృష్టిలో ఉంచుకొని రైతులు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని కోరారు. రైతులకు హాని కలిగించే కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు కుంటి సాకులతో రెండు లక్షల రుణమాఫీని అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. రైతుల పెట్టుబడికి ఉపయోగపడే రైతు భరోసాను నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భూమాత పేరుతో కొత్త రెవిన్యూ ముసాయిదాను తీసుకువచ్చిన ప్రభుత్వం రైతుల కమతాలవారీగా డిజిటల్ సర్వే చేపట్టడానికి ఎందుకు వెనుకడుగు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అకాల అధిక వర్షాలతో రైతాంగం వేసిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని అలాంటి వారిని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలన చేసి ఎకరాకు కనీసం 30 వేల రూపాయల సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, ఎన్నికల హామీలను అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పూనుకోవాలని లేకపోతే రైతాంగ ఉద్యమాలు ఉధృతం కాక తప్పదని హెచ్చరించారు. అనంతరం రైతాంగ సమస్యల డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని కలెక్టర్ గారికి సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి, ఎఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కేశెట్టి సదానందం జిల్లా నాయకులు ఐతం నాగేష్ అల్లి సాబ్ సోమిడి రవి మల్లేష్ సారయ్య సాంబయ్య భారతి మాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆ వాక్యమే అధ్యయనానికి పురికొల్పింది

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఇంటర్వ్యూ (సెప్టెంబర్,2002)




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): "మార్క్స్ ఒక చోట "ప్రిన్సిపుల్స్ ఆఫ్ ఎకనమిక్ జస్టిస్ కెన్ నెవర్ రైజ్ అబౌది సోషల్ కండిషన్స్" (ఆర్థిక న్యాయం సూత్రాలు కూడా భౌతిక పరిస్థితులకు అతీతంగా ఉండవు) అని చెపుతారు. ఈ వాక్యమే నన్ను సీరియస్ అధ్యయనానికి పురికొల్పింది" అంటున్నారు కామ్రేడ్ సీతారాం ఏచూరి. ఆయన సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు. పార్టీ అధికార వార పత్రిక పీపుల్స్ డెమొక్రసీ సంపాదకులు. సందేహమే అధ్యయనానికి నాంది అంటున్న ఏచూరి విప్లవకారునికి అధ్యయనం ఆవశ్యకతను, దానిని కార్యాచరణకు ఉపయోగపెట్టుకోవలసిన విధానం గురించి ప్రజాశక్తి ప్రతినిధులు కొండబాబు, పోతుకూరు కిచ్చిన ఇంటర్వ్యూలో సమగ్రంగా విశ్లేషించారు.

కామ్రేడ్, మార్క్సిస్టు అధ్యయనం ఆవశ్యకత ఎంత వరకూ ఉంది?

మార్క్సిస్టు అంటేనే అధ్యయన శీలి.అధ్యయనం లేకుండా మార్క్సిస్టు ఎన్నటికీ మనలేడు. మార్క్సిస్టుకు అధ్యయనం అనేది స్వాభావికంగా ఉంటుంది. ఉండాలి. అది కమ్యూనిస్టులో అంతర్భాగంగా ఉండాలి. లెనిన్ చెప్పినట్టు 'మార్క్సిజం ఈజ్ ద కాంక్రీట్ ఎనాలిసిస్ ఆఫ్ కాంక్రీట్ కండిషన్స్' (నిర్దిష్ట పరిస్థితిని నిర్దిష్టంగా అధ్యయనం చేయడం).అధ్యయనం జీవితాంతం ఉండాలి. దీన్ని గుర్తించకపోతే డీజనరేషన్ (దిగజారిపోవడం) కు.. తద్వారా డీవియేషన్స్ (పెడధోరణులు) కూ గురవుతాము. తప్పుదారి పడతాము. ఈ రెండింటినీ సరి చేసుకోవాలి. మరోవైపు ప్రజలంతా ఎందుకు మార్క్సిజం వైపు ఆకర్షితులవుతున్నారు అని చూస్తే ఇప్పటి వరకు ప్రపంచంలో మార్క్సిజం ఒక్కటే శాస్త్రీయం.లెనిన్ మాటలనే చూస్తే మార్క్సిజంలో రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి విప్లవకర స్వభావం. రెండు శాస్త్రీయత. ఈ రెండింటిలో ఏ ఒక్కటి లేకున్నా మార్క్సిజమే తప్పుదోవ పడుతుంది...

### శాస్త్రీయ అధ్యయనాన్ని ఎలా నిర్వచించవచ్చు?సమగ్ర అధ్యయనం ఎలా ఉండాలి?

అధ్యయనానికి చదవడం మౌలిక అవసరమే కానీ, చదవడంతోనే అధ్యయనం పూర్తికాదు. అధ్యయనం అనుభవాల మీద కూడా ఆధారపడుతుంది.మార్క్సిస్టుకు అనుభవాలు ఉద్యమాల ద్వారా వస్తాయి.ఉద్యమాలంటే ప్రజానీకంతో కలసి ఉండటం,పోరాడటం, చదవడం,అధ్యయనం,ఉద్యమాలలో పని చేసిన అనుభవం.ఇవన్నీ కలుపుకుంటేనే సమగ్ర అధ్యయనం అవుతుంది.పుస్తక అధ్యయనం..సామాజిక అధ్యయనం.. ఉద్యమాల అధ్యయనం... మూడింటి కలయికే సమగ్ర అధ్యయనం.

### ఒక సామాన్య కార్యకర్త అధ్యయనాన్ని ఎక్కడనుంచి ప్రారంభించాలి. మీ అనుభవాల నుంచి చెప్పండి?

ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత అనుభవాలుంటాయి. వాటిని జనరలైజ్ చేయడం కష్టం. సాధ్యం కూడా కాదు. సామాజికంగా పరిస్థితులు ఏవి, ఎలా మారుతున్నాయి? ఈ విధంగా ఎందుకు జరుగుతోంది? అనే సందేహాలు వస్తాయి. ఆ ప్రశ్న నుంచే అధ్యయనం చేయాలన్న అవసరం, ఆసక్తి మొదలవుతాయి. మార్క్స్ కూడా 'డౌట్ ఎవ్రీ థింగ్ ' అన్నారు. జిజ్ఞాస, ప్రశ్న అధ్యయనానికి పురిగొల్పుతుంది. ఆ సందేహం ఎక్కడ నుంచి మొదలవుతుందో అక్కడి నుంచే అధ్యయనం ప్రారంభించాలి. నేను ఎకనమిక్స్ గ్రాడ్యుయేషన్ చదువుతున్నప్పుడు అర్థశాస్త్రంలో మార్క్సిస్టు అవగాహన మొదట పరిచయమైంది.మార్క్స్ ఒక చోట 'ప్రిన్సిపుల్స్ ఆఫ్ ఎకనమిక్ జస్టిస్ కెన్ నెవర్ రైజ్ అబౌది సోషల్ కండిషన్స్' అని చెపుతారు. ఈ వాక్యమే నన్ను అధ్యయనానికి పురికొల్పింది. న్యాయం అనేది సామాజిక పరిస్థితులకు సంబంధం కలిగి ఉంటుంది. నేటి ఆధునిక నాగరిక సమాజంలో న్యాయం సాధ్యమా? 'జస్టిస్ ఇట్ సెల్ఫ్ ఈజ్ ఏ రిలేటివ్ టర్మ్ అండ్ సోషల్ కండిషన్స్ , దెమ్ సెల్ఫ్ ఛేంజ్' (న్యాయ మనేది సాపేక్షమైనది.. సామాజిక పరిస్థితులు మారుతుంటాయి) ఎకడమిక్ స్టడీలో నుంచి ఆసక్తి మొదలవడం ఒక భాగమైతే, రెండో వైపు నుంచి మన సామాజిక పరిస్తితులు కూడా కారణమయ్యాయి. నేను స్కూలు, కాలేజీ హైదరాబాద్ లో చదివాను. 1967-68లో నక్సలైట్లు, ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణా ఉద్యమం చూశాను. ప్రత్యేక తెలంగాణా వల్ల హైదరాబాద్ వదిలి వెళ్ళాల్సి వచ్చింది. ఆ సమయంలో ఏడాది చదువు పోయింది.వీటన్నింటికీ కారణాలు ఏమిటి?ఎందుకు జరుగుతున్నాయి ఈ ఆందోళనలు? అని వాటి నుంచి కూడా ఆలోచించాను. మన సమాజంలో పరిణామాలను విశ్లేషిస్తూ... వచ్చే సందేహాలన్నింటికీ పరిష్కార మేమిటి? అని ఆలోచించడం అలవర్చుకున్నాను. చుట్టూ పరిస్థితులు, పరిణామాలకు కారణాలేమిటి?.. వాటికి పరిష్కార మేమిటి విశ్లేషించుకుంటూ నేను వామపక్షం వైపు రావటం జరిగింది. కానీ అసలు అధ్యయనం మొదలెట్టాల్సింది ఒక పుస్తకం నుంచి కాదు అనుభావాల నుంచి.

### లెఫ్ట్ వైపు చూస్తున్న తొలి దశలో మీరు చదివిన పుస్తకాలేమిటి?

అప్పటికి ప్రోగ్రెసివ్ లిటరేచర్ బాగా ఉండేది. రాబర్ట్ ఫ్రాస్ట్ పుస్తకాలు ఉండేవి. స్పార్టాకస్, అమెరికాలో కార్మికోద్యమ ఎదుగుదలపై పుస్తకాలు వచ్చేవి. అవి చదివాను.మార్క్సిస్ట్ లిటరేచర్ ముఖ్యంగా చదవడం మొదలెట్టింది ఎకనమిక్స్ గ్రాడ్యుయేట్ గా ఉన్నప్పుడే. ఆ పరిస్థితుల్లో క్యాపిటలిజం అంటే ఏమిటి ? అసలు దాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? అని తెలుసుకోవడం కోసమే మార్క్సిస్టు సాహిత్యం వైపు మళ్ళటం జరిగింది. లెనిన్ 'స్టేట్ అండ్ రివల్యూషన్' నేను సీరియస్ గా చదివిన తొలి పుస్తకం. అంతకుముందూ చదివే వాళ్ళం కానీ సీరియస్ గా చదివింది,ప్రభావితం చేసింది ఇదే. అపుడే సోషలిజం కోసం మనం చేసే పోరాటం ఏ విధంగా ఉండాలన్నది అర్థమయింది.

### మార్క్సిస్టు సాహిత్యం పరిచయమయ్యాక పూర్తిస్థాయి ప్రణాళికా బద్ధంగా చదవడం ఎప్పుడు ప్రారంభమైంది?

ఒకసారి మొదలెట్టాక ఇక అది నిరంతర కార్యక్రమంగా కొనసాగింది. గ్రాడ్యుయేషన్ కాలమంతా ఇలా చదివినా, పరిణతి వచ్చిందనుకున్న దశ మాత్రం ఢిల్లీ జె.ఎన్.యు.లో ఉన్నప్పుడే. అక్కడ రెగ్యులర్‌గా స్టడీ గ్రూప్స్ నిర్వహించుకునే వాళ్ళం. ఒక గెస్ట్ ని పిలిచి లెక్చర్ ఇప్పించుకోవడం, పుస్తకాలపై స్టడీ గ్రూప్స్ నిర్వహించుకోవడం ఆరేడుగురం స్వచ్ఛందంగా చేసేవాళ్ళం. క్యాపిటల్ మూడు సంపుటాలూ అప్పుడే అలా చదివాం... ప్రతి శనివారం సాయంత్రం. మార్క్సిస్టు క్లాసిక్స్ ని అలా చదివేశాం.

### విద్యార్థి దశ కాబట్టి... చదవడం కోసం స్టడీగ్రూపులు నిర్వహించుకునే వాళ్ళా? స్టడీ గ్రూపు కోసం చదివే వాళ్లా?

రెండూ కాదు... చదివింది. అర్థం చేసుకోవడం కోసం. చదివేది ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా అర్థమయ్యేది. స్టడీ గ్రూపులో ఇలా పంచుకున్న అవగాహన నుంచి ప్రామాణిక అవగాహన కొచ్చేవాళ్ళం.

### మార్క్సిస్టు సాహిత్యం చదవడానికి ముందు ఇతర సాహిత్యం చదివే అలవాటుండేదా? లేక నేరుగా ఇవే చదివారా?

చిన్నప్పటి నుంచీ సాహిత్యం చదివే అలవాటుండేది.దానికి ముఖ్య కారణం మాతాతగారు(అమ్మతండ్రి).ఆయన హైకోర్టు జడ్జిగా ఉండేవారు.ఇల్లే పెద్ద లైబ్రరీగా ఉండేది.ఆయన ద్వారా చిన్నప్పటి నుంచీ చదవడం అలవడింది.ఆ అలవాటు తర్వాత కాలంలో చాలా ఉపయోగపడింది.అసలు చదవడానికి ఒక ఇంటలెక్చువల్ డిసిప్లిన్ అవసరం.అది ఎంత ముఖ్యమో ఇప్పటికీ అనిపిస్తుంటుంది.అనుభవంలో తెలుస్తుంటుంది.తరచూ ప్రయాణాల వల్ల చదవడం ఈ మధ్య సరిగ్గా సాగటం లేదు. కానీ ప్రయాణాలనే చదవడానికి ఉపయోగించుకుంటాను.

### ఆకాలంలో ఏయే పుస్తకాలు చదివారు?

ఆ రోజుల్లో కొత్తగా వస్తున్న భారతీయ ఆంగ్ల రచయితల పుస్తకాలు చదివేవాణ్ణి ఆర్.కె.నారాయణన్ అప్పుడే పావులర్ అవుతున్న రచయిత. భారత పరిస్థితుల్లోని వాస్తవికతను వీరు ఎలా అర్థం చేసుకుంటున్నారు.. అని తెలుసుకోవడానికి కూడా చదివే వాణ్ణి. మరోవైపు మరో తాతగారి(నాన్న తండ్రి)కి మత సంబంధ పురాణేతిహాసాల పట్ల ఆసక్తి ఉండేది.ఆయన మూలంగా రామాయణ, భారత,భాగవతాలు చదివాను. వాటిల్లో నుంచి కూడా చాలా నేర్చుకున్నాను. వాటిని నిరాకరించాల్సిన అవసరం లేదు. ఆ అభూతకల్పన నుండి రియాలిటీని గ్రహించడం కోసం అనేక ప్రశ్నలు తలెత్తేవి. అడుగుతూండే వాణ్ణి కాని ఆయన చెప్పగలిగేవారు కారు. రామాయణంలో దక్షిణాది రాజులను... రాముడి మిత్రులు, భక్తులు సైతం జంతువులుగా చిత్రించడంలోని అంతరార్థం ఏమిటి? ఎందువల్ల అలా అలా చిత్రీకరించారు? అనేది నా సందేహాలలో ఒకటి.రామాయణం కథ వచ్చిన రోజుల్లో ద్రావిడులపై ఆర్యుల అధికృత కారణంగా అలా రాశారని కొన్నేళ్ళ తరువాత అర్థమయింది. అప్పటి సోషల్ రియాలిటీ ఆ కథలో అలా ప్రతిబింబించింది. వీటిని అధ్యయనం చేయడాన్ని అభివృద్ధి నిరోధకంగా చూడకూడదు. వాస్తవికతను అర్థం చేసుకోవడానికి వాటిని చదవాలి....ఒకవైపు సమకాలీన సాహిత్యం , మరోవైపు పురాణాలు, 'స్పార్టా కస్' లాంటి పుస్తకాల్లోని తిరుగుబాట్లు.. ఇవన్నీ అభ్యుదయ సాహిత్యం వైపు రావడానికి దోహదపడతాయి

### అభ్యుదయ సాహిత్యాన్ని ఎంచుకునే చదివేవారా?

అసలు చదివితే గదా ఏది అభ్యుదయ సాహిత్యం తెలిసేది. ఇది ప్రోగ్రెసివ్..., ఇది రియాక్షనరీ అని ఎంచుకుని చదవాలనుకుంటే.. అసలు చదవడం సాగదు. రాజకీయ పాఠశాలకు వెళ్లక ముందూ వెళ్ళిన తరువాత.. అవగాహనా, అధ్యయన వేగంలో ఏమైనా తేడా కనిపించిందా? తొలి రాజకీయ పాఠశాలకు 1978లో అనుకుంటా వెళ్ళాను... జలంధర్ పార్టీ కాంగ్రెస్ తరువాత ఆ పాఠశాల జరిగింది.రాజకీయ పాఠశాలలకు వెళ్ళడం చాలా ప్రధానం. నా వ్యక్తిగత అనుభవం ఏమిటంటే వాటికి వెళ్లడం వల్ల చదవడం క్రమానుగతమైంది. స్టడీ గ్రూపులకు వెళ్ళడంకూడా. ఏయే అంశాలకోసం ఏ పుస్తకాలు చదవాలి అనేది క్రమబద్ధమైంది.వేటిని ఎంచుకుని చదవాలనే ప్రాధాన్యతా క్రమం తెలిసింది.

### ఆసక్తితో చదివేవి, అవసరాలకోసం చదివేవి ఉంటాయి. అధ్యయనంలో వీటిని ఎలా ప్లాన్ చేసుకోవాలి?

ఈ రెంటి మధ్య వైరుధ్యం ఉందని నేననుకోను. ఆసక్తి ఉండే వాటిలో కూడా విషయాలు, రాజకీయాలు ఉంటాయి.రిలాక్స్ కోసం డిటెక్టివ్ నవలలు కూడా చదివేవాణ్ణి.. పెట్టుబడి దారులు, ఆయుధ వ్యాపారులు యుద్ధాన్ని ఎందుకు కోరుకుంటారో, వారు యుద్ధాల వల్ల ఎలా లాభపడతారో మొదటిసారి ఒక డిటెక్టివ్ నవల ద్వారానే తెలిసింది. కాబట్టి చదివే వాటి ద్వారా మనం ఏమి గ్రహిస్తామనే దానిపైనే ఇది అధారపడి ఉంటుంది తప్ప ఆసక్తి ఉన్న విషయాలను చదవకూడదని కాదు.కానీ మార్క్సిస్టు మౌలిక క్లాసిక్స్ చదవకుండా వీటి నుంచే అన్ని అర్థం చేసుకుంటామనేది,చైతన్యం పొందుతామనేది తప్పు. అలాగే క్లాసిక్స్ చదివేసి.. అంతా అర్థమయిందనుకోవడమూ సరి కాదు.

### అనేక పుస్తకాలు చదువుతాము కదా! అందులోంచి విషయాలను డ్రా చేయడం గుర్తుంచుకోవడం, నిక్షిప్తం చేసుకోవడం మీరు ఎలా చేస్తారు?

ఎందుకు చదువుతున్నామనే స్పృహ మనకు ఉండాలి. మన జీవితంలోని అనుభవాలకంటే మించి ఇంకా అనేక అనుభవాలున్నాయి. వాటిని మనం అనుభవించే అవకాశం లేదు ఆ అనుభవాల్లోంచి.. మానవ సంబంధాలు..అనుభూతులు ఎలా వుంటాయనేది చదవడం వల్లే తెలుసుకోగలం.అవసరమైతే చదివేప్పుడు నోట్సు తీసుకోవాలి.మననం చేసుకోవడం,రాసుకోవడం చేయాలి.నా జేబులో ఎప్పుడూ చిన్న కాగితాలుంటాయి. ముఖ్యమైన విషయాలు తెలుసుకున్నా, చదివినా.. ఏ విధంగా గ్రహించినా వెంటనే రాసుకుంటాను. ఆత్మవిమర్శతో చెప్పాలంటే..ఈ పనిని నేను కూడా చేయాల్సినంత చేయలేకపోతున్నాను చదివినదీ తెలుసుకున్నదీ, నేర్చుకున్నవీ సహచరులతో పంచుకోవాలి. ఇది క్రమబద్ధంగా జరగాలి.అప్పుడే ఆ జ్ఞానం ఉపయోగపడుతుంది. కొందరు చాలా చదువుతారు. బాగా జ్ఞానం సంపాదిస్తారు. కానీ అది వారికే పరిమితం చేసుకుంటారు. ఇందువల్ల ఉద్యమాలకు లాభం జరగటం లేదు. ఇందుకోసం మానసిక క్రమశిక్షణ అవసరం.అలాగే, ఎంత సాధికారత ఉన్న అంశమైనా సభలు, పాఠశాలలకు వెళ్ళేప్పుడు ప్రిపరేషన్ ఉండాలి. ప్రిపరేషన్ ఉంటే విషయం, క్రమం, పద్ధతీ బాగా ఉంటాయి. చెప్పాలనుకున్నది అవతలి వారికి చేరుతుంది.

### అంత బిజీ షెడ్యూలులో అధ్యయనానికి సమయం ఎలా కేటాయిస్తున్నారు?

దీనికి మానసిక క్రమశిక్షణ అవసరం. ఎక్కువగా ప్రయాణాల్లో గడుపుతూంటాను. చదవడం, రాయడం కూడా ప్రయాణాల్లోనే చేస్తుంటాను. సాంకేతిక అభివృద్ధి వల్ల రాసింది పంపించడమూ సాధ్యమవుతున్నది. ప్రాథమికంగా ప్రతిరోజూ కొంత సమయం అధ్యయనానికి కేటాయించడం అవసరం.కామ్రేడ్ ఇ.ఎం.ఎస్ నుంచి ఇది నేను నేర్చుకున్నాను. ఆయన రోజు ఉదయాన్నే రెండుమూడు గంటలు చదివేవారు. ఆ సమయానికి ఆటంకం ఏర్పడితే ఆ రోజులో ఏదో ఒక సమయాన్ని అందుకోసం సర్దుబాటు చేసుకునేవారు. నేనూ ఉదయాన్నే అలా కేటాయిస్తాను. ఆటంకం ఏర్పడితే సర్దుబాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తాను...

### మొదలుపెట్టిన పుస్తకం అనేక కారణాలతో మధ్యలోనే ఆపేస్తుంటారు. ఈ సమస్య మీరు ఎలా అధిగమిస్తూంటారు?

ఏ పుస్తకమైన చదవాలని ఉండి పూర్తి చేయలేదంటే అది వ్యక్తిగత బలహీనతే.ఆ పుస్తకం పూర్తి చేయాలంటే అది పూర్తయ్యే వరకూ మనతోనే ఉంచుకోవాలి. దానిని పూర్తి చేయాలనే తపనా, ఆసక్తి ఉంటే అది సాధ్యమవుతుంది. భారతీయ రచయితల్లో మార్క్సిస్ట్ ఫిలాసఫర్ గా చెప్పుకునే దేవీప్రసాద్ చటోపాధ్యాయ అముద్రిత రచనలను ఇటీవలే ముద్రించారు. వాటిని చదవడం రెండు నెలల క్రితం మొదలెట్టాను.పూర్తి చేయడం కోసం నా వెంటే ఉంచుకుంటున్నాను.ఆసక్తికరంగా ఉన్న పుస్తకం చదివేప్పుడు ఆకస్మికంగా వేరే పనులేవో తగిలితే స్వల్పంగా చికాకు కలుగుతుంది.నిభాయించుకుని తక్షణావశ్యమైన పనికి దిగుతుంటాను.

### అధ్యయనంలో అప్పటికీ.. ఇప్పటికీ తేడా? ఆ రోజులే బాగున్నాయి.. ఈ రోజుల్లో చదవడానికి టైమ్ ఉండటం లేదు ' అనే ఫీలింగ్ వస్తుంటుందా?

తేడా ఉంది కానీ, అలాంటి ఫీలింగ్ కలుగదు. వాస్తవానికి ఇప్పుడు సమయం మిగులుతోంది. టెక్నాలజీ పెరగడం వల్ల ఇప్పుడు సమాచారం, వెంటవెంటనే తెలిసిపోతోంది. ఇప్పుడు టెక్నాలజీ, టీవీ ఛానల్స్ వల్ల సమాచారం కోసం ఎక్కువ సేపు ఎదురుచూడాల్సిన పని లేకుండా పోయింది. వీటి వల్ల గతం కంటే చదవడానికి ఎక్కువ సమయం మిగులుతోంది రోజుల్లో సమాచార సేకరణకే ఎక్కువ సమయం పట్టేది.

### వేర్వేరు రంగాలు, సామాజిక వర్గాలకు సంబంధించి వస్తున్న సమకాలీన సాహిత్యం చదవాల్సిన అవసరం ఉందా?

ఖచ్చితంగా ఉంది. అలా వస్తున్న మంచి సాహిత్యంతో పాటు అంతకుమించి పనికిరానిది కూడా వస్తున్నది. వాటిని వేరు చేసుకుని సమకాలీన సాహిత్యం చదవాల్సిందే.

### విషయాధ్యయనంలో స్పెషలైజేషన్లు సంబంధించి..?

స్పెషలైజేషన్ అంటే మిగతా చదవకూడదని కాదు. జనరల్ గా అన్ని విషయాల గురించిన ప్రాథమిక అవగాహన కోసం చదవడం, అలాగే పనిచేస్తున్న అంశంమీద స్పెషలైజేషన్ చేయడం అవసరం.ఒకే విషయం స్పెషలైజేషన్ చేసి, మిగతా వదిలేయడం సరికాదు. సమగ్రతా రాదు.స్పెషలైజేషన్ లేకుండా అన్ని విషయాలు చదవడం వల్ల కూడా ప్రయోజనం ఉండదు.

### ఇప్పటికీ మీకు ఇన్స్పిరేషన్ ఇచ్చే పుస్తకం రచయిత?

చెప్పడం కష్టం. చాలామంది ఉన్నారు. చాలా పుస్తకాలున్నాయి అయినా నే దృష్టిలో క్లాసిక్ మాస్టర్ పీస్ మాత్రం మార్క్స్ రాసిన 'లూయీ బోనపార్టీ ఎయిటీంత్ బ్రుమెర్'. ఆలసట పోగొట్టుకోవడం కోసం తరచూ చదువుతూండే పుస్తకం అది. అందులోని ఒక వాక్యం. 'మేన్ మేక్స్ హిస్టరీ బట్ నాట్ అన్ ది సర్కు స్టెన్సెస్ ఛూజన్ బై హిమ్!' (మనుషులే చరిత్ర నిర్మాతలు. అయితే వాళ్లనుకున్న పరిస్థితుల ఆధారంగా కాదు).

## ప్రమాదాల నివారణకై రక్షణ కవచాలు



నర్సంపేట (గౌతమ్ న్యూస్): గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం రేణుక ఎల్లమ్మ వద్ద గల తాటి వనంలో సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్ అధ్యక్షతన డివిజన్ లోని 6 మండలలాలకు చెందిన గీత కార్మికులకు రక్షణ కిట్లపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రక్షణ కిట్లు ధరించడం ద్వారా ప్రాణాపాయం ఉండదన్నారు. ప్రతి గీత కార్మికుడు ట్రయినర్లు చెప్పిన సూచనలు పాటించి శిక్షణ పొందాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. సొసైటీ సభ్యులకు మాత్రమే కాకుండా ఏజెన్సీ గీత కార్మికులకు కూడా కాటమయ్య రక్షణ కవచాలు ప్రభుత్వం అందించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆబకారి శాఖ సిఐ. నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడత డివిజన్ లోని 33 మంది గీత కార్మికులకు రక్షణ కిట్లు మంజూరు చేసిందనారు. రెండో విడత మరో 50 మంది గీత కార్మికులకు కిట్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని నరేష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో అబ్కారి ఎస్. ఐ. ఆర్. రాజయ్య, బీసీ వెల్ఫేర్ అధికారులు భాస్కర్, నరేందర్, ట్రైనర్లు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, నరేష్, ప్రవీణ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, గంధసిరి సంబరాజ్యం గౌడ్, మర్ద సురేష్ గౌడ్, కక్కెర్ల నాగయ్య గౌడ్, పొగాకు రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్, గట్టు సమ్మయ్య గౌడ్, పూజారి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవ్వరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి



### డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్(గౌతమ్ న్యూస్): శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠినంగా వ్యవహరించాలని డీజీపీకి సీఎం రేవంత్ ఆదేశించారు. లా అండ్ ఆర్డర్‌పై సీఎం రేవంత్ ఫోకస్ చేశారు. ఇవాళ లా అండ్ ఆర్డర్‌పై సమీక్ష నిర్వహించను న్నారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో సీరియస్‌గా ఉండాలని డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారం పోయిందనే అక్కసుతో కొందరు కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. సైబరాబాద్ కమిషనర్లతో డీజీపీ జితేం దర్ సమావేశమయ్యారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడ దన్న డీజీపీ శాంతిభద్రతల కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ప్రయ త్నించే వ్యక్తులపై జీరో టాలరెన్స్ ఉంటుందన్నారు. ప్రజలందరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

## క్లాసు రూంలో ఉపాధ్యాయులు సెల్ ఫోన్ వాడొద్దు?



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): తరగతి గదిలో సెల్‌ఫోన్ మాట్లాడే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఉన్నతాధి కారులు గురువారం సాయంత్రమే సర్క్యూలర్ ను జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమలు పరచాలని ఆదేశించారు. తరగతి గదుల్లో కొందరు ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ మాట్లాడుతున్నట్టు సమాచారం ఉందని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. దీనిని నివారించడం కోసం సర్క్యూలర్‌ను జారీ చేసినట్టు చెప్పారు. దీని ప్రకారం ఇక నుంచి తరగతి గదుల్లో ఉపాధ్యా యులు సెల్‌ఫోన్ మాట్లా డడం నిషేధం. సీసీఏ మార్గదర్శకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నట్టు అధికారులు తమ సర్క్యూలర్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయు లందరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు..

## సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు

## పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



రంగారెడ్డి(గౌతమ్ న్యూస్): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అక్టోబర్ నెలలో జరిగే సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ మరియు అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పథకాల గురించి అవగాహన పెంచుకోవడానికి సమాచార హక్కు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విద్యా అధికారులు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు,మెడికల్ సిబ్బంది, అంగన్వాడి ఉద్యోగులు మరియు అన్ని శాఖల అధికారుల సమక్షంలో విద్యార్థులకు, యువకులకు సమాజంలో సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ ఏ కార్యక్రమాలు ప్రజలకు అవసరం పడతాయని అవగాహన సదస్సును ఏర్పాటు చేయుటకు జాతీయ మరియు రాష్ట్ర కమిటీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,ఆర్టీఐ రంగారెడ్డి జిల్లా సభ్యులు రామగళ్ళ శ్రీనివాస్,దొడ్డి రాజు యాదవ్,కాకి శేఖర్,ఉడుగుల మధు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి జీవిత విశేషాలు




హైదరాబాద్(గౌతమ్ న్యూస్): సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో 1970లో సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం జర్నలిస్టు సీమా చిశ్తీని వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం. విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం)లో చేరారు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఆయన 1992లో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018 హైదరాబాద్ మహాసభలోనూ, 2021 కోజికోడ్ మహాసభలోనూ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతూ.. ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలక పాత్ర పోషించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు. ఆ పార్టీ అధికారిక పత్రిక పీపుల్స్ డెమోక్రసీ పత్రికకు సుదీర్ఘకాలం సంపాదకులుగా పనిచేశారు.

## డిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారిచే మహా అన్నదాన కార్యక్రమం



నర్సంపేట ,(గౌతమ్ న్యూస్): నర్సంపేట మండలం దాసరిపల్లి గ్రామంలో దాసరి రాజిరెడ్డి (డి ఆర్ ఆర్) ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల దాత, విగ్రహ దాతగా మహాన్నదాతగా దాసరి ప్రవీణ రాజిరెడ్డి యూఎస్ఏ వారు దాతలుగా ఉన్నారు. గురువారం గణనాథుడికి ట్రస్టు సభ్యులచే నిర్వహించిన ఉత్సవాలలో గ్రామంలోని ప్రజలు విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా జరిపించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల రాజేందర్, బి. బిక్షపతి, జి.సురేష్, లింగం, మాజీ సర్పంచ్ శ్రీను, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం



**అమరావతి,:** భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి.. ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని.. నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని.. పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సీఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే.. 17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సీఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు.. మొదటి ఫ్లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఫ్లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ. 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకూ 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్,అనగానిసత్యప్రసాద్,పి.నారాయణ,నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో ఇసుక అక్రమ మైనింగ్
## గత ప్రభుత్వం తీరుపై సుప్రీం కోర్టు అసహనం



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. అధికారుల తీరుపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంపై హరిత ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జేపీ పవర్ వెంచర్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జేపీ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు విచారించింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు పలు అంశాలను లేవనెత్తింది. షోకాజ్ నోటీసులు, ఎఫ్ఐఆర్ లు అన్నీ ఇదే ఏడాది జులై, ఆగస్టులోనే ఎందుకు ఉన్నాయని, షోకాజ్ నోటీసులు అన్నీ ఒకే తరహాలో ఉండటంపై సుప్రీం కోర్టు అసహనంవ్యక్తం చేసింది. మేము గతంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన తర్వాత కూడా జులై, ఆగస్టు నెలల్లోనే షోకాజ్ నోటీసులు జారీ చేయడంలో ఎందుకు తాత్సారం చేశారని సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వం మారిన తర్వాత కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టుకు చెప్పారు. ఇప్పటి వరకు 9 మందిపై కేసులను నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అక్రమ మైనింగ్ వ్యవహారం దాదాపు అరికట్టామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టుకు చెప్పారు. తాము ఎక్కడా అక్రమ మైనింగ్ పాల్పడలేదని, ఈ వ్యవహారంపై తమపై ఎక్కడా కేసులు నమోదు కాలేదని జేపీ పవర్ వెంచర్స్ తరపు న్యాయవాది సుప్రీం కోర్టుకు చెప్పారు. అయితే మైనింగ్ చేసిన తర్వాత తప్పకుండా సమాధానం ఇవ్వవలసిందే అని సుప్రీంకోర్టు ధర్మాసనం జేపీ పవర్ వెంచర్స్ కు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తాము ఇప్పటికీ నోటీసులు జారీ చేశామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాది సుప్రీం కోర్టుకు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో మైనింగ్ వ్యవహారంపై అన్ని రకాల ఉల్లంఘనలు జరిగాయని న్యాయవాది నాగేంద్ర కుమార్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హరిత ట్రైబ్యునల్ జేపీ పవర్ వెంచర్స్ కు భారీ జరిమానా విధించింది. హరిత ట్రైబ్యునల్ తీర్పును సవాలు చేస్తూ జేపీ పవర్ వెంచర్స్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. జేపీ పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్ విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో అక్రమ మైనింగ్ నిలుపుదల చేయాల్సిందే అని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారు అంటూ నవంబర్ 14వ తేదీ లోపు తాజా నివేదిక దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ నవంబర్ 18వ తేదీకి వాయిదా పడింది. గత వైసీపీ ప్రభుత్వంలో జేపీ పవర్ వెంచర్స్ ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో ఇసుక వ్యాపారం చేసిన విషయం తెలిసిందే జేపీ పవర్ వెంచర్స్ సంస్థ గనుల శాఖ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇసుక వ్యాపారం చేసిందని ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఇప్పటికే జేపీ పవర్ వెంచర్స్పై ఆంధ్రప్రదేశ్ ఏసీబీ అధికారులు విచారణ మొదలుపెట్టారు.

## తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడుదలకు కోర్టు ఆదేశాలు



హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్ సమర్పించిన బెయిల్ బాండ్లను రౌస్ అవెన్యూ కోర్టు ఆమోదించింది. ఆయనను విడుదల చేయాలని తీహార్ జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు కేజ్రీవాల్కు షరతులతో కూడిన బెయిల్ను మంజూరు చేసింది. రెండు పూచీకత్తులతో పాటు రూ.10 లక్షల బెయిల్ బాండ్లను ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఢిల్లీ మద్యం పాలసీ కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు గురించి ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశించింది. కేజ్రీవాల్కు బెయిల్ రావడంపై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు స్పందించారు. ఇంతకాలం ఆమ్ ఆద్మీ కుటుంబ సభ్యులు గట్టిగా నిలబడ్డారని, అందుకు ధన్యవాదాలు అని కేజ్రీవాల్ అర్ధాంగి సునీతా కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అరవింద్ కేజ్రీవాల్ వంటి నిజాయతీపరుడు, దేశభక్తి కలిగిన నేత మరొకరు లేరని రుజువైందని మనీశ్ సిసోడియా పేర్కొన్నారు. ఆయన అరెస్టు బీజేపీ కుట్రలు చేసిందని ఆరోపించారు. ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని జైల్లో పెట్టారని మండిపడ్డారు. కేజ్రీవాల్కు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తాను న్యాయస్థానానికి, రాజ్యాంగానికి, అంబేడ్కర్కు సెల్యూట్ చేస్తున్నానన్నారు. కేజ్రీవాల్కు బెయిల్ వచ్చిన నేపథ్యంలో తమ పార్టీ మరింత పుంజుకుంటుందని ఆ పార్టీ నేత రాఘవ్ ఛద్దా అన్నారు. ఈరోజు ఢిల్లీలో, దేశంలో ఎంతో సంతోషం కనిపిస్తోందన్నారు.

## తెలంగాణలో వరద నష్టంపై
## కేంద్ర బృందం తో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృం దాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయం లో కేంద్ర బృందంతో ఆయ న సమావేశమ య్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నా రు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాల న్నారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టి కి తీసుకెళ్లారు. నిబంధన లు లేకుండా తక్షణ సాయం గా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్య కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు

# రైతు కూలీ జనం చేసిన వీరోచిత పోరాటం



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. పోరాడితే పోయేదేమీ లేదన్న తెగింపుతో భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం రైతుకూలీ జనం తిరగబడిన అపూర్వ ఘట్టం. చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం. ఉక్కు సంకల్పంతో ప్రాణాలను తృణప్రాయంగా భావించి పోరాడిన వీరులు, వీరవనితలూ ఎందరో. రాజ్య వ్యవస్థపట్ల సమాజంలో అసంతృప్తి రగిలినప్పుడు జరిగేవే సామాజిక ఉద్యమాలు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో హైదరాబాద్ సంస్థానంలో ఆహార ధాన్యాల కొరత విపరీతంగా ఏర్పడింది. ధాన్య సేకరణ కోసం ప్రభుత్వం అనేక ఫర్మానాలను జారీ చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు రైతులు లెవీ ధాన్యాన్ని కొనాల్సి రావడం, ధాన్య సేకరణతో తెలంగాణలోని చిన్న, మధ్య తరగతి రైతాంగం, రైతు కూలీల్లో అసంతృప్తి ప్రబలింది. తెలంగాణలో నాగు అనే వడ్డీ వ్యాపారం రైతులను కూలీలుగా మార్చింది. ఇన్ని ప్రజా వ్యతిరేక విధానాలను సహించలేని ప్రజలు నిజాం నిరంకుశ పాలనను, భూస్వామ్య వ్యవస్థను అంతం చేయడం, పన్నుల నిరాకరణ, మద్యపాన నిషేధం, వడ్డీ వ్యాపారాన్ని నిర్మూలించాలంటూ సాగించిన ఈ రైతాంగ సాయుధ పోరాటం భారత దేశ రైతాంగ పోరాటాల్లో ఒక మహత్తర విముక్తి పోరాటం. చైనాలో తప్ప ఆసియాలో ఇంత పెద్ద రైతాంగ పోరాటం ఎక్కడా జరగలేదు. ఈ పోరాటం వల్ల తెలంగాణలో పాలన, రాజ్యాగ సంస్కరణలు, పాఠశాలలు, పౌర హక్కులు, ఉద్యోగ నియామకాలు మొదలైన అంశాల్లో ప్రజల్లో చైతన్యం పెరిగింది. ఆంధ్రమహాసభ ప్రారంభించిన ఉద్యమం ప్రాంతీయ ఆర్థిక రాజకీయ ఆకాంక్షలు, మధ్య తరగతి, శిష్టవర్గాల అభిమతాలను రాజకీయ అలజడులను ప్రతిబింబించింది. 1936 నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంతంలో తన కార్యక్రమాలను ప్రారంభించి కాలక్రమంలో తెలంగాణ రైతు ఉద్యమానికి నాయకత్వం వహించింది. 1944- 46 మధ్యకాలంలో తెలంగాణ అంతటా కమూనిస్టు పార్టీ కార్యక్రమాలు విస్తరించి ఆంధ్రమహాసభ తీర్మానాలను చేజిక్కించుకొని పెద్ద ఎత్తున రైతు ఉద్యమం ప్రారంభం కావడానికి అనువైన వాతావరణాన్ని ఏర్పర్చారు. 1946లో ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులు, రాజకీయ సామాజిక పరిస్థితులు రైతాంగ పోరాటం ప్రారంభం కావడానికి దోహదపడ్డాయి. 1946 జూలై 4న లాఠీలు, కొడవళ్లు పట్టుకొని వేలాది మంది రైతులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి దేశ్‌ముఖ్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే దేశ్‌ముఖ్‌లు ఏర్పాటు చేసుకున్న కిరాయి గూండాలు జరిపిన కాల్పుల్లో దొడ్డి కొమరయ్య నేలకొరిగాడు. కొమరయ్య వీర మరణంతో ఉద్యమం ఉధృతమై సాయుధ పోరాటానికి నాంది పలికింది. నిజాం ప్రభుత్వానికి దేశ్‌ముఖ్‌లు, బడా భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంలో వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మొదట్లో తిరుగుబాటు ఆకస్మికంగా ప్రారంభమైంది. కమ్యూనిస్టులు, ఆంధ్రమహాసభ, దళితులు రైతాంగ ఉద్యమానికి నైతిక మద్దతును అందించారు. 1948లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ రెండో సమావేశంలో తెలంగాణ రైతాంగ పోరాటాన్ని ఒక విప్లవ పోరాటంగా కొనసాగించాలని తీర్మానించారు. రైతులందరినీ సైన్యంగా ఏర్పర్చి గెరిల్లా పోరాటం చేశారు. నిజాం ప్రభుత్వం ఎదుర్కొంటున్న కల్లోల పరిస్థితులను, ప్రజల భయాందోళనలను గుర్తించిన భారత ప్రభుత్వం 1948, సెప్టెంబర్ 13న భారత సైన్యాన్ని హైదారాబాద్‌కు పంపించింది. తెలంగాణ ప్రాంతంలో రజాకార్లు కాశీం రజ్వీ సృష్టించిన అరాచకం, దారుణ, మారుణకాండలకు అడ్డుకట్ట వేయడానికి, శాంతి భద్రతలను కాపాడటానికిగాను పోలీస్ చర్యను జరిపి హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసారు. ఈ చర్య అనంతరం కూడా భారత కమ్యూనిస్టు పార్టీ సాయుధ రైతాంగ పోరాటాల్ని కొనసాగించాలని నిర్ణయించడం వివాదాస్పదంగా మారింది. నిజానికి పోలీస్ చర్య సర్వసమ్మతం కాకపోయినా అత్యావశ్యక చర్య అయింది. రజాకార్లను అణిచివేసి నిజాం పాలనను అంతం చేసి సైనిక ప్రభుత్వాన్ని నెలకొల్పడంతో తెలంగాణ ప్రాంతంలో కొనసాగుతున్న రైతు ఉద్యమాన్ని అణిచివేయడంపై కేంద్రం దృష్టి కేంద్రీకరించినది. ఈ చర్యలో భాగంగా భారత సైన్యం కమ్యూనిస్టు దళాలను అణిచివేయడానికి సకల ప్రయత్నాలు చేసింది. వీటన్నింటి ప్రభావంతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఉపసహంరించుకోవాల్సి వచ్చింది. అంతిమంగా ఐదేండ్ల పాటు కొనసాగిన ఈ వీరోచిత రైతాంగ పోరాటంలో వివిధ స్థాయిలకు చెందిన రైతులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ ఉద్యమం మొట్టమొదటిసారిగా కౌలుదారు, భూమిలేని రైతు కూలీలను ఏకం చేసింది. పేద రైతులు బలం పుంజుకోగలిగారు. ముఖ్యంగా వెట్టిచాకిరికి గురవుతున్న గిరిజన రైతులు వెట్టి నుంచి విముక్తి పొందారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రభావంతో సుమారు పది లక్షల ఎకరాల భూమిని భూమిలేని నిరుపేదలకు పంచారు. తెలంగాణ రైతు ఉద్యమం కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసింది. భూస్వామ్య వ్యవస్థ బలహీనపడి రైతాంగంలో ఐక్యత బలపడింది. రజాకార్లకు వ్యతిరేకంగా పుచ్చపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చండ్ర రాజేశ్వరరావు, దేవులపల్లి వెంకటేశ్వరరావు నాయకత్వంలో రైతాంగ పోరాటం తీవ్ర రూపం దాల్చింది. 1947 సెప్టెంబర్ 11న నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోరాట కాలంలో గ్రామరక్షక దళాలు రక్షణ వ్యవస్థగా ఏర్పడ్డాయి. సర్దార్ వల్లభ బాయ్ పటేల్ హైదరాబాద్‌లో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని పార్లమెంట్లో ప్రస్తావించారు. సుమారు 4000 గ్రామాలను కమ్యూనిస్టులు తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూస్వాముల భూములను భూమిలేని పేదలకు రైతుకూలీలకు పంచారు.

# మణిపూర్‌లో చల్లారని మంటలు



ఇలా ఎంత కాలం? మా చదువులు సాగేదెలా? మా భవిష్యత్తు ఏమైపోవాలి? అంటూ మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో వేలాది విద్యార్థులు తాజాగా రోడ్లపైకి వచ్చి చేసిన ప్రదర్శన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతకానితనాన్ని, సమస్య పరిష్కారంలో వారి నాన్పుడు ధోరణిని కళ్లకు కడుతోంది.గత పదిహేను నెలలుగా మణిపూర్‌లో హింసాగ్ని రావణకాష్ఠంలా రగులుతూనే ఉంది. కుకీ, మైతేయి తెగల మధ్య చెలరేగుతున్న ఘర్షణల్లో ఇప్పటివరకూ మరణించినవారి సంఖ్య మూడు వందలకు పైమాటే. దాదాపు 70 వేల మంది ఇల్లూవాకిలీ వదిలి, శరణార్థి శిబిరాలలో మగ్గుతున్నారు. ఇక మిగిలిన జనమంతా ఎప్పుడేం జరుగుతుందో, ఏ క్షణంలో ప్రత్యర్థి తెగకు చెందినవారు దాడి చేసి ప్రాణాలు తీస్తారోననే భయంతో బిక్కుబిక్కుమంటూ గడపుతున్నారు. గత పది రోజులుగా హింసాకాండ తారస్థాయికి చేరింది. మయన్మార్ సరిహద్దులకు సమీపంలో ఉన్న జిరిబామ్ జిల్లాలో కుకీ సాయుధులు అత్యంత అధునాతన ఆయుధాలతో దాడులకు దిగుతున్నారు. గత పది రోజులుగా ఇరువర్గాలకు మధ్య జరుగుతున్న దాడులకు తొమ్మిది మంది బలయ్యారు. ప్రత్యర్థులపై తెగబడేందుకు దుండగులు డ్రోన్లు, రాకెట్లను వాడుతున్నారంటే అక్కడ శాంతిభద్రతల పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. కుకీలు దీర్ఘశ్రేణి రాకెట్లను సైతం వినియోగిస్తున్నారన్న వార్తలు విస్మయం కలిగిస్తున్నాయి. ఇంతటి ప్రమాదకరమైన ఆయుధాలు వారి చేతిలో పడినా, మణిపూర్‌లో మోహరించి ఉన్న సైన్యం, పోలీసులు ఏం చేస్తున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. పోలీసుల నుంచి దోచుకున్న ఐదు వేలకు పైగా ఆయుధాలను ఆందోళనకారులు బహిరంగంగా ప్రదర్శించడం, వీధుల్లో కవాతు చేయడం అక్కడ పరిపాటిగా మారింది. జనాభాలో అధిక శాతంగా ఉన్న మైతేయిలను ఎస్టిల జాబితాలో చేర్చే విషయాన్ని పరిశీలించాలంటూ హైకోర్టు గత ఏడాది మే నెలలో జారీ చేసిన ఉత్తర్వులతో మణిపూర్ భగ్గుమంది. 36 లక్షల మంది ప్రజలు నివసించే ఈ ఈశాన్య రాష్ట్రం యావత్తు రెండుగా విడిపోయింది. లోయ ప్రాంతాలపై మైతేయిలు, కొండ ప్రాంతాలపై కుకీలు ఆధిపత్యం చెలాయిస్తూ, ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు. అయినప్పటికీ ఇంతవరకూ కంటితుడుపు చర్యలు మినహా సమస్య శాశ్వత పరిష్కారానికి పాలకులు చేపట్టిన చర్యలు శూన్యం. బిజెపి పాలిత మణిపూర్‌లో శాంతిభద్రతల పరిరక్షణ వ్యవహారాలను కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో యూనిఫైడ్ కమాండ్ పర్యవేక్షిస్తోంది. దీనివల్ల తన చేతులు కట్టేసినట్లు అవుతోందని భావిస్తున్న ముఖ్యమంత్రి, తాజాగా అల్లర్లు చెలరేగిన నేపథ్యంలో గవర్నర్‌ను కలసి యూనిఫైడ్ కమాండ్‌ను తనకు అప్పగించాలంటూ విన్నవించుకున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో విఫలమయ్యారనే కారణంగా బీరేన్ సింగ్‌పై బిజెపి అధిష్ఠానం ఇప్పటికే గుర్రుగా ఉంది. పార్టీ ఎంఎల్‌ఎలను వెంటబెట్టుకుని మరీ వెళ్లి గవర్నర్‌ను కలసి యూనిఫైడ్ కమాండ్‌పై అధికారాలు ఇవ్వాలని బీరేన్ కోరడంతో ఇక రాష్ట్రంలో నాయకత్వం మార్పు తప్పదన్న ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే అసలు సమస్యను వదిలిపెట్టి పార్టీలో అంతఃకలహాలపై బిజెపి అధిష్ఠానం దృష్టిసారిస్తోందన్న విమర్శలకు తాజా పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. ఏడాదిన్నరగా ఘర్షణలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి వహించడం ప్రతిపక్షాల చేతికి అస్త్రంగా మారింది. ఎక్కడ ఏ ఘర్షణ జరిగినా అక్కడకు వెళ్లి బాధితులకు సాంత్వన చేకూర్చే ప్రధాన మంత్రి ఇప్పటి వరకూ మణిపూర్‌ను సందర్శించకపోవడం విపక్షాలకే కాదు, సామాన్యుడి గుండెలను సైతం భగ్గుమనేలా చేస్తోంది. డబుల్ ఇంజన్ సర్కార్‌గా గొప్పలు చెప్పుకునే బిజెపి పెద్దలు, తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రంలో పరిస్థితులు ఇంత ఘోరంగా ఉంటే ఏడాదిన్నరగా ఏమీ చేయలేకపోవడం అసమర్థత గాక ఇంకేమిటన్న విమర్శకుల ప్రశ్నకు ఏం జవాబు చెబుతారు? కేంద్ర ప్రభుత్వం ఇకనైనా చిత్తశుద్ధితో రంగంలోకి దిగకపోతే మణిపూర్‌లో పరిస్థితి మరింత అల్లకల్లోలంగా మారుతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను తప్పించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని పెద్దలు ఇకనైనా పరిగణనలోకి తీసుకోవాలి. ఘర్షణలకు ప్రధాన కారణంగా భావిస్తున్న మైతేయి, కుకీ తెగల పెద్దలను, ఇతర రాజకీయ పార్టీల ప్రతినిధులను ఒక వేదికపైకి చేర్చి, చర్చలకు శ్రీకారం చుట్టడం ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నించడం శ్రేయస్కరం.

# వరద శాపానికి కేంద్రం సత్వర సాయమే వరం!



నింగిని, నేలను ఏకం చేస్తూ కురిసిన వర్షాలకు వచ్చిన వరదలతో ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. జనం జీవితాలు తలకిందులయ్యాయి. వరదల విధ్వంస తీవ్రత మాటలకు అందనిది. నీట మునిగిన ఇళ్లూ, పొలాలను తలచుకుంటేనే బాధితుల గుండెలవిసిపోతున్నాయి. బుడమేరు వరద ప్రభావం ప్రధానంగా విజయవాడ నగరంపైనే ఉంది. పది రోజులపాటు ముంపునీటిలోనే చాలా కాలనీలు తేలియాడాయి. సింగ్‌నగర్, కృష్ణా హోటల్ సెంటర్, వాంబే కాలనీ, న్యూ రాజరాజేశ్వరిపేట, పాయకాపురం, ప్రశాంతినగర్, సుందరయ్యనగర్, కండ్రిక, రాజీవ్‌నగర్, జక్కంపూడి కాలనీ, అంబాపురం తదితర ప్రాంతవాసులు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. వారి ఇళ్లు, బిల్డింగ్‌లు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతినడంతో పాటు కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు, చిన్నాచితకా ఉద్యోగ, వ్యాపారాలతో బతుకు బండిని నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులు దారుణంగా దెబ్బతిన్నారు. ఇళ్లలో సామాగ్రి పూర్తిగా నాశనమైంది. దుస్తుల నుంచి గృహోపకరణాల వరకు నీట మునిగిపోయాయి. వంట సామాన్లు, గ్యాస్ స్టౌవ్‌లు నీటితో నిండిపోయాయి. పిల్లల పుస్తకాలు, సర్టిఫికెట్లు వరదపాలయ్యాయి. ద్విచక్ర వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. కొన్ని బురదలో కూరుకుపోయాయి. ఒక్కో ఇంటికి కనీసం లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగినట్లు సమాచారం. వరదలతో చిన్న పరిశ్రమలు చితికిపోయాయి. యంత్రాలు నీట మునిగి దెబ్బతిన్నాయి. ముంపు ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలపై చాలా మంది ఆధారపడి జీవిస్తున్నారు. దీనివల్ల యజమానులకు ఆర్థిక నష్టంతో పాటు కూలీల జీవనోపాధికి గండి పడింది. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, ఫ్యాన్సీ షాపులు నడుపుకునే వారికీ నష్టం వాటిల్లింది. వారి దుకాణాలను వరద నీరు ముంచెత్తడంతో విలువైన సరుకులు నీటమునిగాయి. ఏపీలో వరదనష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని పంపించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తికి కేంద్రం వేగంగా స్పందించింది. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం- జనం కడగండ్లను ప్రత్యక్షంగా పరిశీలించింది. మళ్లీ రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి నష్టం అంచనా వెయ్యడానికి మరోసారి రాష్ట్రానికి వచ్చింది. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, పార్టీలు, వ్యక్తులు, మానవతావాదులు వరద ప్రాంత ప్రజలకు సహాయ చర్యలు చేపడుతున్నారు. వేల కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. కాబట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు, నివేదికల పేరిట ఆలస్యం చెయ్యకుండా సత్వరం ఆర్థిక సాయం అందిస్తే వరద బాధితులకు వరం అవుతుంది. విజయవాడలో అనేక ప్రాంతాల్లో నిలిచిన వరద నీటికి లక్షలాది మంది నిర్వాసితులు కాగా, అపార నష్టం వాటిల్లింది. రోడ్లు, మౌలిక సదుపాయాలూ దెబ్బతిన్నాయి. పంటల నష్టం జరిగి రైతులు నిండా మునిగిపోయారు. దెబ్బతిన్న మౌలిక వసతుల్ని బాగు చెయ్యడం, చిట్టచివరి వ్యక్తికి కూడా సాయం అందేలా చూడడం, జన జీవనం, ఉపాధి కార్యక్రమాలు తిరిగి మామూలు పరిస్థితికి వచ్చేలా తోడ్పాటు అందించాలి. వీటన్నిటికీ నిధులు అవసరం. కాబట్టి కేంద్రం సత్వర్వం సాయం అందించాల్సి ఉంది. విపత్తు తీవ్రత దృష్ట్యా దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి పెద్ద విపత్తు ఇదే. వరద సహాయం అందించడంపై కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలి. కేంద్ర మంత్రులు, బృందాలు పర్యటించినా ఇప్పటివరకు తక్షణ సహాయం ప్రకటించలేదు. గత పది రోజులుగా వరద ప్రాంతాల్లో ప్రజలు నరకయాతన పడుతున్నారు. తక్షణ సహాయంతో పాటు వరద ముంపు నుంచి శాశ్వత నివారణ చర్యలపై కేంద్రప్రభుత్వం దృష్టి పెట్టాలి. ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని కేంద్రం వేగంగా ఆర్థిక సహాయం అందించాలి. వరద బాధితుల సమస్యలు పరిష్కరించాలి. దెబ్బతిన్న వాహనాలకు ఇన్సూరెన్స్ చెల్లింపు విషయంపై స్పష్టమైన ఆదేశాలివ్వాలి. పెట్టుబడులను కోల్పోయిన రైతులకు ఉదారంగా సాయం చెయ్యడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. అరకొర నిధులు విడుదల చేసి చేతులు దులుపుకోకుండా, కేంద్ర ప్రభుత్వం మానవీయంగా వ్యవహరించాలి. నిబంధనలతో ముడిపెట్టకుండా సత్వరం నిధులు విడుదల చేస్తే ప్రకృతి వైపరీత్యాలకు తల్లడిల్లుతున్న రాష్ట్రాలు త్వరితగతిన కోలుకుంటాయి.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి బాలకృష్ణ కూతురు..



**అమరావతి,:** భారీ వర్షాలతో అల్లాడి పోయిన తెలుగు రాష్ట్రాలకు సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు అండగా నిలిచారు. ఇరు రాష్ట్రాలకు విరాళాలు ప్రకటించారు. తాజాగా ముఖ్యమంత్రి సహాయనిధికి నందమూరి బాలకృష్ణ రూ.50లక్షలు విరాళంగా అందించారు. కొద్ది రోజులు విరాళం ప్రకటించగా.. శుక్రవారం బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధికి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ రూ.5కోట్లు విరాళంగా అందించింది. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ ను అందజేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం విరాళంగా ఇచ్చారు. ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షన్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఒకరోజు బేసిక్ పేను సెప్టెంబర్ నెల జీతం నుంచి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని జేఏసీ నేతలు కోరిన సంగతి తెలిసిందే. పోలీసులు కూడా తమ ఒక్క రోజు వేతనాన్ని వరద బాధితులకు విరాళంగా ఇచ్చారు. పోలీసుల ఒక జీతం రూ.11 కోట్ల ,06,83,571 చెక్?ను డీజీపీ జితేందర్, ఇతర పోలీసులు అధికారులు సెప్టెంబర్ 11న సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ప్రముఖ నిర్మాత, నటి సుప్రియ యార్లగడ్డ ముఖ్యమంత్రి సహాయ నిధికి అన్నపూర్ణ స్టూడియోస్ తరపున రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఆమె రేవంత్ రెడ్డిని కలసి 50 లక్షలు చెక్ అందించారు. సోను సూద్ ఏపీ, తెలంగాణకు కోటి చొప్పున రెండు కోట్ల విరాళం ప్రకటించారు. ప్రభాస్ ఏపీ తెలంగాణకు కోటి చొప్పున రెండు కోట్ల విరాళం ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి రూపాయలు విరాళం ప్రకటించారు. జూనియర్ ఎన్టీఆర్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్ కు 50 లక్షల చొప్పున ఇచ్చారు. మహేష్ బాబు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్ కు 50 లక్షల చొప్పున ప్రకటించారు. విశ్వక్ సేన్ ఏపీ, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్స్ కి 5 లక్షల చొప్పున ఇచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా తెలంగాణకు విరాళం అందించారు.

## కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకొస్తున్నారు



**హైదరాబాద్, :** తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా ఉన్నాయి. ఇద్దరి మధ్య వాగ్వివాదం.. ప్రాంతీయ విభేదాల వరకు వెళ్లింది. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య ఈ సవాళ్ల పర్వం కొనసాగింది. తాజాగా అరికెపూడి గాంధీ మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నాని అన్నారు. కేసీఆర్‌ను కలిసేది తన వ్యక్తిగత విషయం అని చెప్పారు. అయితే.. పాడి కౌశిక్ రెడ్డి విద్వేషాలను రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యానించారు అరికెపూడి గాంధీ. కౌశిక్ రెడ్డి రౌడీయిజం చేయడానికి దేనికి అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి ఇప్పుడే కాదు గతంలో కూడారెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని అరికెపూడి గాంధీ మండిపడ్డారు. మహిళలను అవమానించేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడారన్నారు. చీర, గాజులు గురించి మాట్లాడటం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. అంతేకాదు.. కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని.. తీరు మార్చుకోవాలి అని అరికెపూడి గాంధీ హితవు పలికారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. రెచ్చగొట్టినందునే తాను మాట్లాడాల్సి అలా మాట్లాడాల్సి వచ్చిందనీ చెప్పుకొచ్చారు. కేసీఆర్ అంటే తనకు గౌరవమే అన్నారు. కౌశిక్‌రెడ్డి తీరుతో కేసీఆర్ గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు వస్తుందని... నోరు అదుపులోలేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు అరికెపూడి గాంధీ కామెంట్స్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీశ్ రావు సమర్ధిస్తారా అని ప్రశ్నించారు అరికెపూడి గాంధీ. వారు ఆయన కామెంట్స్ ను సమర్ధిస్తే తాను సమర్ధిస్తానని అన్నారు. తాను నోరు జారింది కూడా వాస్తవమే అని ఎమ్మెల్యే అంగీకరించారు. అక్రమ సంపాదనపై కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. కౌశిక్ రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందంటూ అరికెపూడి గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. అయితే.. తన ఇంటిపై జెండా ఎగుర వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరు? ప్రభుత్వాన్ని డిస్ట్రబ్ చేసేందుకే ప్రయత్నాలంటూ అరికెపూడి గాంధీ వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా..
## ప్రభుత్వానికి హరీశ్ రావు సూటి ప్రశ్న



హైదరాబాద్: పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. "శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలనుకుంటున్నారు. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి పాఠాలు చెప్పడం కాదు. తెలంగాణలో ఏం జరుగుతుందో చూడాలి. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పార్టీ ఫిరాయింపులు జరిగాయి. పీఏసీ చైర్మన్ నియామకం కూడా అలాగే జరిగింది. మీరు మాపై విసిరే రాళ్లే అధికారంలోకి బీఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ స్వామిని, యాదాద్రి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అని రేవంత్ అన్నారు. మరి దానికి ఏమని సమాధానం చెబుతారు. పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా ఇది జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో నీ పెత్తనం ఏంటని అరికెపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్పా? సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు. ముందు రెచ్చగొట్టింది గాంధీ. ఆయనకు చెప్పిన సమాధానం అది"అని హరీశ్ రావు తెలిపారు. గురువారం జరిగిన తొక్కిసలాటతో తనకు భుజం నొప్పి మొదలైందని.. డాక్టర్లు ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ సూచించారని హరీశ్ వివరించారు.

# పెరుగుతున్న నిరుద్యోగం తరుగుతున్న అవకాశాలు..




ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ పర్చేసింగ్ పవర్ ప్యారిటీ (పీపీపీ) లెక్కలను బట్టి 3.36 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. గణనీయంగా పెరుగుతున్న భారతీయ మధ్య తరగతి వృద్ధి వినియోగంలో పెరుగుదలకు దారితీస్తుంది. ఇది అంతర్జాతీయ కంపెనీలను మన దేశంలో పెట్టుబడులు పెట్టేలా ఆకర్షిస్తోంది. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థల అంచనాల ప్రకారం 2027 నాటికి అమెరికా, చైనా దేశాల తరువాత మనదేశం మూడో స్థానానికి చేరుకోవచ్చు. అయితే ఉత్సాహం ఉరకలెత్తే యువత చోదకశక్తిగా ఇరవై ఒకటో శతాబ్దంలో ప్రధాన లబ్ధిదారు భారతదేశమేనని విశ్లేషిస్తున్నారు. అయితే భారత్ నిలకడగా అభివృద్ధి సాధించాలంటే నిరుద్యోగం, క్రమంగా తగ్గిపోతున్న యువ జనాభా అనే రెండు ప్రధాన అవరోధాలను సమర్థవంతంగా అధిగమించాల్సి ఉంటుంది.

### నిరుద్యోగ కోరల్లో యువత

పారిశ్రామిక వృద్ధిని పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం, ఉద్యోగాలను సృష్టించడం, దిగుమతిపై ఆధారపడటం తగ్గించ డం, జీడీపీ వృద్ధి రేటును పెంచడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి దోహదం చేయాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ 2014లో ప్రవేశపెట్టిన "మేక్ ఇన్ ఇండి యా" ఉపాధి కల్పనలో అనుకున్నంతగా సఫలం కాలేదనే చెప్పాలి. ప్రతి సంవత్సరం భారతదేశ కార్మిక మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న లక్షలాది మంది యువకులకు తగిన ఉద్యోగాలు సృష్టించడం దేశ నాయకత్వానికి అతి పెద్ద సవాలుగా మారింది. ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌ఓ)లు సంయుక్తంగా రూపొందించిన తాజా నివేదిక ప్రకారం 2011లో 61 శాతంగా ఉన్న శ్రామిక జనాభా, 2021 నాటికి 64శాతానికి చేరిందని, ఇది 2036 నాటికి 65శాతానికి పెరగొచ్చని అంచనా వేశారు. దేశంలోని ప్రతి ముగ్గురు యువకులలో ఒకరికి విద్య, ఉద్యోగం లేదా నైపు ణ్య శిక్షణ లేదని ఇది వెల్లడించింది. పాఠశాల విద్య లేని వారి కంటే ఉన్నత విద్యావంతులైన యువకులలో నిరుద్యోగం ఎక్కువగా ఉందని, చదవడం, రాయడం రానివారిలో నిరుద్యోగిత రేటు 3.4 శాతం ఉంటే, పట్టభద్రులలో నిరుద్యోగిత రేటు 29.1 శాతంగా ఉందని ఈ నివేదిక పేర్కొంది.

### నైపుణ్యలేమి అసలు అడ్డంకి!

నైపుణ్యాల లేమి, నాణ్యమైన ఉద్యోగాలు లేకపోవడం వల్ల 2022-23లో 15-29 ఏళ్ల మధ్య ఉన్న పట్టణ యువతలో దాదాపు 16% మంది నిరుద్యోగులుగా మిగిలారని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ డేటా చూపిస్తోంది. కానీ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఏకానమీ (సీఎంఐఈ) డేటా ప్రకారం యువత నిరుద్యోగ రేటు 45.4% వరకు ఉంది. సీఎంఐఈ సర్వే ప్రకారం, భారత్‌లో నిరుద్యోగిత రేటు 2024 మే నెలలో 7 శాతం నుండి 2024 జూన్ నాటికి 9.2 శాతానికి పెరిగింది. దేశంలోని పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ భారతదేశంలో కూడా నిరుద్యోగిత రేటు పెరుగుతోంది. పట్టణ నిరుద్యోగిత రేటు మేలో 8.6 శాతం నుంచి జూన్‌లో 8.9 శాతానికి పెరిగితే, గ్రామీణ నిరుద్యోగిత రేటు 6.3 శాతం నుంచి 9.3శాతానికి పెరిగింది. లేబర్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్పీఆర్) జూన్‌లో 40.8శాతం నుండి 41.4 శాతానికి పెరగడం, ఉపాధి రేటు 38 శాతం నుండి 37.6 శాతానికి తగ్గడంతో నిరుద్యోగిత రేటు పెరిగింది. దేశంలో నిరుద్యోగిత రేటు విద్యా స్థాయితో పెరుగుతోందని ఐఐఎం లక్నో అధ్యయనంలో కూడా వెల్లడైంది. 2020-21లో నిరక్షరాస్యులు, ప్రైమరీ కంటే తక్కువ చదువుకున్న యువతలో (15-29) నిరుద్యోగ రేటు వరుసగా 0.57%, 1.13% కాగా, ఉన్నత విద్యావంతులలో 14.73% శాతం నిరుద్యోగిత ఉందని తేల్చింది. ప్రస్తుతం శ్రామిక శక్తిలో 35శాతం ఉన్న మహిళా భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. దేశం శ్రామిక శక్తిలో కొనసాగుతున్న లింగ ఆధారిత అసమానతను వీలైనంతగా తగ్గించాలి.

### తరగనున్న యువశక్తి

స్వాతంత్ర్యానంతర భారతదేశంలో సగటు ఆయుర్దాయం దాదాపు రెట్టింపు కాగా, జనాభా నియంత్రణ తదితర చర్యలతో సం తానోత్పత్తి రేటు తగ్గి బాలబాలికల సంఖ్య తరిగిపోతోంది. కేంద్ర గణాంకాల శాఖ నివేదిక ప్రకారం, 2021లో దేశ జనాభా లో పదిహేనేళ్ల లోపు వారు సుమారు 26 శాతం ఉంటే, 2036 నాటికి వారు 20.1 శాతానికి తగ్గనున్నారు. కాగా అదే సమ యంలో 60 ఏళ్లకు పైబడిన పురుషులు 9.5శాతం నుంచి 13.9శాతానికి, మహిళ లు 10.7 శాతం నుంచి 16 శాతానికి పెరగనున్నారు. 2036 నాటికి దేశంలో బాలబాలికల సంఖ్య తగ్గిపోయి, అరవై ఏళ్లు పైబడిన వారు అధికమవుతారని ఈ నివే దిక వెల్లడించింది. దేశీయ ఉత్పాదకత, సంక్షేమ వ్యయం, కుటుంబ పోషణలపై అత్యంత తీవ్ర ప్రభావం చూపే పరిణామమిది. ఈ పరిస్థితిని అధిగమించడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం తక్షణం ప్రారంభించాలి.

### పరిష్కారాలు..

దేశ విద్యా విధానం ఆధునిక ప్రపంచ అవసరాలకు తగినట్లు మారనందువలన విద్యా ర్థులు ఆచరణాత్మక నైపుణ్యాలు లేకుండానే ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశించి భంగపడుతున్నారు. వచ్చే ఐదేళ్లలో 14.8కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉందని నిపుణులు అంటు న్నారు. ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఇటీవలి బడ్జెట్‌లో కేంద్రం కేటాయించిన రూ.2లక్షల కోట్లను సద్వినియోగం చేసే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఇంటర్న్‌షిప్, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి యువతను నేరుగా పరిశ్రమలో చేరేందుకు అనువైన నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దాలి. భారత్ వృద్ధిరేటు స్థిరంగా కొనసాగుతున్నా ఉద్యోగ కల్పనలో వెనుకపడింది. కాబట్టి కొలువుల సృష్టికి దోహదపడే తయారీ రంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఉపాధి కల్పనలో, ఆర్థికాభి వృద్ధిలో కీలకపాత్ర పోషించే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించే విధంగా ప్రభుత్వం విధానాల రూపకల్పన చేయాలి. నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలి. ఉపాధి వెతుక్కుంటూ యువత వలస బాట పడుతుండగా గ్రామాల్లో వయోవృద్ధులు ఎక్కు వగా నివసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి స్థానికంగా ఉద్యోగాలను సృష్టించడం ద్వారా దీన్ని నివారించి, యువత వలసలను అరికట్టవచ్చు. నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా యువత సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుంటే సమ్మిళిత అభివృద్ధి ద్వారా"వికసిత్ భారత్" సాధన అసాధ్యమేమీ కాదు!

# రాహుల్, హోదాకు తగ్గట్టు ప్రవర్తించండి!



రాష్ట్రీయ స్వయం సేవక సంఘాన్ని అనవసరంగా, అసందర్భంగా దూషించడం రాహుల్ గాంధీకి ఒక రాజకీయ వైచిత్రిగా మారింది. ఈ సంస్థపై అవాకులు చవాకులు పేలడం ఆయన దినచర్యలో భాగంగా మారిందంటే అతిశయోక్తి కాదేమో! స్వదేశంలోనూ, విదేశాలలో ఆ సంస్థను ఆడిపోసుకోవడం తనకుండే టాలెంట్‌గా ఆయన అనుకుంటున్నారేమో! అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఆ సంస్థపై అనవసర విమర్శలు గుప్పించిన విషయం ప్రపంచ రాజకీయ విశ్లేషకులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆర్ఎస్ఎస్ గురించి, దేశం పట్ల, సమాజం పట్ల ఆ సంస్థకు ఉండే నిబద్ధత గురించి ప్రపంచ రాజకీయ నాయకులకు బాగా తెలుసు. గతంలో ఈ సంస్థను ఇస్లామిక్ తీవ్రవాద సంస్థ అయిన 'సిమీ'తో పోల్చి దేశ ప్రజల ముందు తలదించుకోవలసిన పరిస్థితి తెచ్చుకున్నారు. పది సంవత్సరాలు ప్రతిపక్ష హోదా లేక చతికిలబడి, మూడో పర్యాయం మిత్రపక్షాల సహాయంతో 99 సీట్లు గెలిచి, ప్రతిపక్ష హోదాను పొందిన వెంటనే బీజేపీనీ, దాని మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్నీ విచక్షణ కోల్పోయి దూషించడం రాహుల్ గాంధీ హోదాకు తగినది కాదు. 1952 నుంచి ప్రతిపక్ష పాత్రను హుందాగా నిర్వహిస్తూ వచ్చిన బీజేపీ (1980 వరకు జనసంఘ్ పేరుతో) నుండి ఆయన స్ఫూర్తి పొందవలసిన అవసరం ఉంది. రాహుల్ గాంధీని ఈ దేశ అధినేతగా చూడాలని ఉత్సాహం చూపించే ఓటర్లను తృప్తి పరచడం కోసమైనా ఆయన హుందాగా ప్రవర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

హిందూ ఓటు పోలరైజ్ కావడం వల్లే..

ఇక రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘాన్ని తిట్టడానికి ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు పోటీ పడుతుంటారు. ఈ దేశానికి గొప్ప సంస్కృతి, చారిత్రిక వైభ వం, ఆధ్యాత్మిక పరంపర ఉందని, ఈ దేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలపాలని పరిశ్రమించే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ఆలోచన విధానాన్ని పైన తెలి పిన మూడు వర్గాలు వ్యతిరేకిస్తూనే ఉంటాయి. దేశం లో ఈ సంఘం ప్రభావాన్ని నిలువరించి, దాని రాజకీయ క్షేత్రమైన బీజేపీ దూకుడును ఎదుర్కోవడానికి ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు, హిందూ సంస్కృతికి వ్యతిరేకంగా పనిచేసే విదేశీ ఎన్జీవో ప్రతినిధులు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు. వీరందరికీ రాహుల్ గాంధీ ఒక ఆశాకిరణంగా మారారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలను దుమ్మెత్తిపోస్తూ, దూషించడంతో హిందువులు సంఘటిత శక్తిగా మారి, హిందూ ఓటు పోలరైజ్ కావడం వల్లనే కాంగ్రెస్ అటు కేంద్రంలో, అనేక రాష్ట్రాల్లో తుడిచిపెట్టుకుపోయిందనీ, దాని స్థానంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందనే విషయం రాహుల్ గాంధీ గ్రహించకపోవడం ఆయన మూర?త్వానికి పరాకాష్ట!


ఎందుకింత ద్వేషం?

ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ విచక్షణారహితంగా ద్వేషం వెళ్లగక్కడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఆయన క్రిస్టియన్ వారసత్వానికి చెందినవారు కావడం మొదటి కారణం కాగా, కులాల వారిగా ఉండే హిందువులను ఆర్ఎస్ఎస్ ఒక సంఘటితశక్తిగా మలచడం, దాని రాజకీయ క్షేత్రమైన బీజేపీని అధికారంలో ఉంచి, దేశంలో జాతీయవాద భావాలను ప్రాచుర్యంలోకి తేవడం రెండవ కారణం. ఇక తన తల్లి సోనియా గాంధీ ప్రధాని కాకపోవడానికి ప్రధాన కారణం ఆర్ఎస్ఎస్ అని, ఆయన భావించడం, హిందూ సమాజానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని ఆ సంస్థ దేశ ప్రజలకు వివరించి, హిందువుల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేక భావాన్ని నిర్మాణం చేయడమూ మరొక కారణం.

దూషిస్తూ పోతే గల్లంతు కాక తప్పదు!

ఇక ఈ దేశంలో హిందుత్వం కోసం, హిందూ సంస్కృ తి కోసం ఎవరు కృషి చేసినా, వారిని దూషించడం ఒక ఆనవాయితీగా, అది ఒక ప్రత్యేక లౌకికవాదంగా హిందూ వ్యతిరేక హిందూ రాజకీయ నాయకులు భావించడం పొరపాటు. హిందుత్వాన్ని దూషిస్తే ముస్లింలు, క్రైస్తవులు గుండుగుత్తగా ఓట్లు వేస్తారనే తప్పుడు భావనలను ఈ దేశ నాయకులు తమ మెదళ్లలోకి ఎక్కించుకోవడం ఈ దేశానికి పెద్ద ప్రమాదం తెచ్చిపెట్టే విషయం. అసెంబ్లీలలో పాకిస్తాన్ జిందా బాద్ అనే నినాదాలు చేస్తున్నా, జిహాదీ ఉగ్రవాద భావాలతో వీడియోలు చేసి, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నా, లౌకికవాద ముసుగు వేసుకున్న రాజకీయ నాయకులు గోడమీద పిల్లుల్లా ప్రవర్తించడం ఈ దేశ ప్రజాస్వామ్యానికి తీవ్రస్థాయిలో నష్టాన్ని కలిగిస్తుంది. మైనారిటీ ఓట్ల కోసం ఈ దేశ ఉత్థాన పతనాలతో బలంగా పెనవేసుకున్న హిందువులను, వారికోసం పనిచేసే ఆర్ఎస్ఎస్‌ను అనవసరంగా దూషిస్తే ఈ దేశంలోఏ రాజకీయ పార్టీ అయి నా గల్లంతు కావాల్సిందే!

# పేరుకే పార్ట్ టైమ్...చేసింది ఫుల్ టైమ్!




తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2024 సెప్టెంబర్ 4 నుండి గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న దాదాపు 6000 మంది పార్ట్ టైం టీచర్లను ఎటువంటి సమాచారం లేకుండా తొలగిస్తున్నామని సర్క్యులర్ ద్వారా, జోనల్ ఆఫీసర్ల ద్వారా తెలియజేస్తూ వీరికి ఉద్వాసన పలకడం జరిగింది. దీని ద్వారా ఆ 6000 మంది కుటుంబాలు రోడ్డున పడి జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయి. వీరు ఈ గురుకుల సంస్థను నమ్ముకుని గత పది పదిహేను సంవత్సరాల నుండి ఉద్యోగాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో పేదపిల్లల కోసం, వారి విద్యాభివృద్ధిలో ఎంతో శ్రమతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఈ పార్ట్ టైం టీచర్ల పాత్ర అమోఘం. గత సంవత్సరం ట్రిబ్ ద్వారా వచ్చిన నూతన ఉపాధ్యాయులను నింపగా కూడా ఈ 6000 మంది పార్ట్ టైం ఉపాధ్యాయుల అవసరం ఉంది. కానీ వీరిని ఏ కారణం చేత తొలగించారో ఇప్పటివరకు సంస్థ అధికారులు, కార్యదర్శి కానీ సమాధానం చెప్పడం లేదు. దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల చదువులపై ప్రభావం చూపనుంది. కావున దీనిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి.

### పాఠాలు చెప్పడం లేదని..

ఒకవేళ పార్ట్ టైమ్ టీచర్లను తొలగించాలనుకుంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో పనిచేసే పార్ట్ టైం టీచర్లను కూడా తొలగించాలి. కానీ కేవలం ఎస్సీ గురుకులాల్లో పనిచేసే పార్ట్ టైం టీచర్లను తొలగించడంలో మతలబు ఏంటనేది బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో గురుకుల పాఠశాలల సంస్థ కార్యదర్శులుగా పనిచేసిన వారికి రాని ఇబ్బంది ఇప్పుడు రావడంలో ఆంతర్యం ఏమిటి? ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్ట్ టైం టీచర్లు లేకుండా గురుకులాలు నడవడం అనేది ఒక కల.

ఇప్పటికే పిల్లలు పాఠాలు జరగడం లేదని అక్కడక్కడ వారి తల్లిదండ్రులతో పాటు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ఇది ఇలాగే సాగదీస్తే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల విద్యార్థులు రోడ్లపైకి వస్తే పరిస్థితి వస్తుంది.

### ఇంత అన్యాయపు ఆరోపణలా?

రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో పనిచేసే పార్ట్ టైం టీచర్లు పేరుకే పార్ట్ టైం.. కానీ చేసేది ఫుల్ టైం. వీరు సూపర్ విజన్ డ్యూటీ, నైట్ స్టడీ, నైట్ స్టే డ్యూటీ, ఎస్కార్ట్ డ్యూటీ, హాలిడే డ్యూటీ, మెస్ డ్యూటీలతో పాటు హౌస్ మాస్టర్ డ్యూటీలు రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేసి పిల్లల విద్యాభివృద్ధిలో తోడ్పాటు అందించడం జరుగుతుంది. కానీ ఇన్ని డ్యూటీలు చేస్తున్నప్పటికీ, వీరు కేవలం నాలుగు పీరియడ్లు మాత్రమే చెప్పి వెళ్తున్నారని సంస్థ కార్యదర్శి, ఉన్నతాధికారులు పేర్కొనడం చాలా హాస్యాస్పదం. వీరి సేవలను గుర్తించడంలో ఉన్నత అధికారులు విఫలం అవుతున్నారా? లేదా కిందిస్థాయి అధికారులు సరైన సమాచారం అందించడంలో పొరపాటు జరుగుతుందా? అనేది క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి.

### సమాన వేతనం, భద్రత కావాలి!

ఈ ఎస్సీ గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్ల జీతభత్యాలు, ఇతర గురుకులాల్లోని పార్ట్ టైం టీచర్ల జీతభత్యాల్లో చాలా వ్యత్యాసం ఉంది. కాబట్టి వీరికి సమాన పనికి సమాన వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలి. ఒకవేళ కాంట్రాక్టు లేదా అవుట్ సోర్సింగ్ విధానంలో గనుక తీసుకుంటే వీరినే తీసుకుని వారికి న్యాయం చేసి వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున, గురుకుల సంస్థ తరపున భరోసా కల్పించాలని కోరుతున్నాం.